VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704484

సంపుటి 24 సంచిక 110 | విజయవాడ 26—7—74 శుక్రవారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5—40	రు. 6—00
3 నెలలకు	13—20	18—00
6 నెలలకు	32—40	35—00
సంవత్సరమునకు	64—80	70—00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

బేగ్, పార్థసారథి చర్చలు

న్యూఢిల్లీ, జులై 25

కాశ్మీర్ భవిష్యత్తుపై ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షులు మీర్జా అఫ్జల్ బేగ్, ప్రధాన మంత్రి ప్రతినిధి శ్రీ పార్థసారథి మధ్య నేడుదయం గంటసేపు చర్చలు జరిగాయి.

ఈ చర్చలు నేటి మధ్యాహ్నంకూడా కొనసాగుతాయి.

ఇదీ లోకం



మనం పేదలకు కట్టించార్సిన ఇళ్ళ నమూనా యిదే. ఇలాంటి ఇళ్ళయితే గాలి, వెల్తురూ దాగా వుండి పేద ప్రజలు ఆరోగ్యంగా వుంటారు.

హరిజనులను హింసించే వారిపై తీవ్ర చర్యలు

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జులై 25

హరిజనులపై అత్యాచారాలుజరిపేవారిపై ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంటుందని శాసనసభలో నేడు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు చెప్పారు. ఈ విషయంలో ఎట్టి జాప్యం జరగదని ఆయన సభకు హామీ యిచ్చారు.

341 వ శాసనసభ నిబంధన మేరకు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, శ్రీనివాసులురెడ్డి, శ్రీ సి.వి.కె. రావు, శ్రీ యస్. వెంకటరత్నం, శ్రీమతి ఈశ్వరీబాయిలు ప్రవేశపెట్టిన తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధానంయిస్తూ పై విషయం చెప్పారు. జులై 20 వ తేదీన గుంటూరుజిల్లా పెదవలిపాలెంలో భూస్వాములు దొంగతనం చేశాడనే అనుమానంపై ఒక హరిజన యువకుణ్ణి కొట్టగా, అతను చనిపోయాడని దానిపై ఏమిచర్య తీసుకున్నారని అడుగుతూ పై ప్రశ్న వేశారు.

ఆ ఘటన జరిగినరోజున, శ్రీ వాముకోటి కృష్ణ ఇంట్లో పంగళసూత్రం దొంగిలించబడిందని ఆ భూస్వామి, అతని బంధువులు హరిజన యువకుడు కోటేశ్వరరావును అనుమానించి, ఒక చెట్టుకి కట్టి, కొట్టారని, చెప్పారు. అతడు చెప్పిన సమాచారాన్ని పురస్కరించుకుని మరొక హరిజనుడు ఆదంరి, ఒక అగ్రకులానికిచెందిన వీరాంజనేయులు అనే యువకుణ్ణికూడా బాలకృష్ణమూర్తి యింటికి తీసుకువచ్చి కొట్టారని చెప్పారు.

మరొక హరిజనుడు ఏసురత్నం కొల్లూరు పోలీసుస్టేషన్‌కువెళ్ళి యీఘటనను వివరించగా, పోలీసులు వెంటనే దర్యాప్తు జరిపేందుకై ఆ గ్రామం వెళ్ళారని ముఖ్యమంత్రి చెప్పారు. తర్వాత, కోటేశ్వరరావును పోలీసు స్టేషన్‌కు తీసుకు వెడుతుండగా, దారిలో చనిపోయాడు. ఈఘటనలో నిందితులు యిద్దరిని, బాలకృష్ణమూర్తితో సహా పోలీసులు అరెస్టుచేశారు. మిగతా నేరస్థుల్ని కూడా అరెస్టు చెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. కోటేశ్వరరావు బౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపామని, యింకా రిపోర్టు రావలసి వుందని ముఖ్యమంత్రి చెప్పారు. చనిపోయిన యువకుని తల్లిదండ్రులకు రు. 500/- లు ఎక్స్‌గ్రేషియోగా యివ్వడం జరిగింది.

హరిజనులపై అత్యాచారాలు నిత్యకృత్యమైపోయాయనీ, అటువంటి చర్యలు జరగకుండా తీవ్రచర్యలు తీసుకోవలసింది గాను పలువురు ప్రతిపక్ష సభ్యులు అనుబంధ ప్రశ్నల ద్వారా తెలియజేశారు.

అసెంబ్లీలో బి. వి. ప్రేతాత్మ!

హైదరాబాద్, జులై 25

మరణించిన ఉపముఖ్యమంత్రి బి. వి. సుబ్బారెడ్డి ప్రేతాత్మ అసెంబ్లీలోకొచ్చిందని శ్రీ సి. వి. కె. రావు నేడు శాసనసభలో స్పీకర్‌కు పిర్యాదు చేశారు.

వ్యవసాయశాఖకు చెందిన ప్రశ్నని శ్రీ రావు లేశారు. అందులో బి. వి. సుబ్బారెడ్డి పేరు చూపిందారు. ప్రస్తుత వ్యవసాయ మంత్రిగారిని సుబ్బారెడ్డి ప్రేతాత్మ ఆవహించిందా? అని అడిగారు.

తాను కూడా ఆపేరు ఉండడాని చూశాననీ అది ఎక్కడొచ్చిందో, ఎలా వచ్చిందో, ఎందుకొచ్చిందో కనుక్కుంటానని స్పీకర్ రంగారెడ్డి అన్నారు. (నవ్వులు)

ఆ ప్రశ్నకు సమాధానం శ్రీ సుబ్బారెడ్డి వ్యవసాయ మంత్రిగా వున్నపుడు తయారు చేసిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వివరణ యిచ్చారు.

ఏమైనప్పటికి సభకు వ్రతం సమర్పించే ముందు అపేర్ల విషయాన్ని ప్రభుత్వం చూసి ఉండాల్సిందని స్పీకర్ అన్నారు.

తహశీల్ ఆఫీసులలో భూ విస్తీర్ణాల చెల్లింపుకై ఏర్పాట్లు

శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాదు, జులై 25

రైతులు భూమిశిస్తులను తహశీల్ ఆఫీసులో చెల్లించేందుకై ఏర్పాట్లు చెయ్యడానికి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి తరపున విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చెప్పారు.

శ్రీ భూపతి ప్రశ్నకు సమాధానం యిస్తూ, యింతవరకు 17 లక్షల పాస్ పుస్తకాలను కలెక్టర్లకు అందచేసినట్లు, సాధ్యమైనంత త్వరలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందచేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు.

జాయింటు పట్టాలు అడ్డు వస్తున్నందువల్ల, అనుకున్నంత త్వరగా పాస్ పుస్తకాల పంపిణీ జరగలేదని మంత్రి అంగీకరించారు.

జాయింటు పట్టాలను విడకొట్టే కార్యక్రమం కొనసాగుతోందని చెప్పారు.

ప్రస్తుతంవున్న పద్ధతిలో పంద సంవత్సరాలకైనా జాయింటు పట్టాలను విడదీసే కార్యక్రమం పూర్తికాదని, ఇది రైతులకుభూముల ఎరిమితి మారుతుందని, పాస్ బుక్‌లలో పేర్కొని వాటిని రైతాంగానికి జారీ చెయ్యవలసిందిగా సభ్యులుకోరారు. ఆ ప్రతిపాదనను పరిశీలించేందుకై మంత్రి అంగీకరించారు.

అనుమతి లేకుండానే కరంజ ప్రాజెక్టు నిర్మాణం

కర్ణాటక చర్యలపై శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జులై 25

కేంద్ర, జల, విద్యుత్ కమిషన్ అనుమతిలేకుండానే కర్ణాటక ప్రభుత్వం మంజీర నదిపై కరంజ ప్రాజెక్టును నిర్మిస్తున్న విషయాన్ని కేంద్రప్రభుత్వ దృష్టికి తెస్తూ వుత్తరం వ్రాశానని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో చెప్పారు.

కాంగ్రెస్ సభ్యులు యం. నారాయణరెడ్డి ప్రశ్నలకు సమాధానంచెబుతూ ఈవిషయం చెప్పారు.

ఎగువ ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నందువల్ల మన రాష్ట్రంలో మంజీర నదికి తక్కువ నీరు ప్రవహిస్తుంది అని మంత్రి చెప్పారు.

కర్ణాటక ప్రభుత్వం కరంజ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించిందని శ్రీ రెడ్డి అన్నారు.

నిజాంసాగర్ సమస్య

నిజామాబాద్‌లోని నిజాం సాగర్ ప్రాజెక్టు నీటిలోవుండే మెదక్ జిల్లాలోని సింగూరు ప్రాజెక్టును సంబంధించి శ్రీ నారాయణరెడ్డి ప్రధాన ప్రశ్న అడిగారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు పూడికవల్లకై తులు తాగా యిబ్బందులుపడుతున్నారని, తీవ్రమైన నష్టాలకు గురౌతున్నారని, సింగూరు ప్రాజెక్టునిర్మిస్తే నిజాంసాగర్‌కు నీరు అధికంగా నీరు రావడానికి తోడ్పడుతుందని, తమరు ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిని నిర్మించాలని ఆయన కోరారు.

అంతకుముందు మేజర్ యిరిగేషన్ మంత్రి శ్రీ పి. కృష్ణమూర్తి ఆయన ప్రశ్నలకు సమాధానం యిస్తూ నిజాం సాగర్‌లో అధికాధికంగా పూడిక పెరుగుతున్నదృష్ట్యా, 8కోట్ల ఎకరాలకు తక్షణ ముంపుకు గురిఅయ్యేదృష్ట్యా సింగూరు ప్రాజెక్టు నిర్మిస్తే నిజాంసాగర్‌కు సాగునీరు ఎక్కువగా చేరుతుందని ఆ విషయమై కేంద్రజలకమీషన్, విద్యుత్‌శాఖ మంత్రిత్వశాఖకు డాక్టరు కె.యల్. రావు దీనికి ప్రభుత్వంయొక్క ప్రతిపాదనచేస్తూ సకాలంలో పర్యవేక్షణ చేయించాలని సూచించామని ఆయన వివరించారు. పున్నదని, సమీపనాళ్ళల్లో శాసనసభకు నిర్ణయం చేస్తామని అన్నారు.

నిజాం సాగర్‌లో పూడికవల్ల ఆయకట్టు లోని ఆ 10 వేల ఎకరాలకు ప్రాజెక్టు నీరు అందకపోవడంతో శ్రీ వేములపల్లి శ్రీకృష్ణకోనసహా అనేక మంది సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ సింగూరు ప్రాజెక్టు నిర్మాణంతోసహా అన్ని చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని త్వరలో నిర్ణయం చేస్తామని అన్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రణాళికతో 63 లక్షల రూపాయలు, యితర ప్రాజెక్టులకు 30 లక్షల రూపాయలు కేటాయించామని ముఖ్యమంత్రి అన్నారు.

వచ్చే సంవత్సరం 1 కోటి రూపాయలు ఆ మరుసటి ఏడు 8 కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయాలని అనుకుంటున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టు క్రింద ఇరిగేషన్ సౌకర్యాలకోసం నిజాంసాగర్ రిజర్వాయర్ గ్రాయి 1.2 మీటర్లు పెంచాలని అనుకొంటున్నామని, ఉప్ప ప్రయోజనాలకు భంగకరంగా యితర యిరిగేషన్ పొరుగు రాష్ట్రాలు ప్రవర్తిస్తే అనుమతించవని అన్నారు. నాగార్జునసాగర్ పైన అనేక ప్రాజెక్టు ఉన్నందున సాగర్‌వద్ద పూడిక ఎక్కువ అవకాశాలేదని శ్రీ నాగిరెడ్డి కి ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రస్తుతంవున్న ప్రాజెక్టులు పూర్తికానిదే కొత్త ప్రాజెక్టులు చేపట్టటం జరగదన్నారు.

పాట్నా యూనివర్శిటీ భవనానికి నిప్పు

ఏసంగులి అరెస్టు

పాట్నా, జులై 25

ఇంటర్మీడియట్ పరీక్షల ప్రారంభం సందర్భంగా పాట్నా యూనివర్శిటీ భవనంలో పరిపాలనా విభాగానికి నిప్పంటించడానికి నేడు కొందరు దుండగులు ప్రయత్నించారు.

మంటలను వెంటనే ఆర్పివేయడం జరిగింది. ఈసందర్భంగా ఏసంగులని అరెస్టుచేశారు.

యూనివర్శిటీ భవనాలముందు అర్ధంగంలో తిరుగుతున్న 10 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఒక కాలేజీలో విద్యార్థుల పరీక్షహాల్లో ప్రవేశించి, పరీక్షా పత్రాలను చించి వేసినాలిచ్చుకుంటూ ఎదురుతిరిగి వచ్చారు.



ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోడానికి పెద్ద కరెన్సీనోట్ల రద్దు పనికిరాదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చావన్ ఉవాచ!

నెల్లూరు

సహకార బ్యాంకులో రు. 1 లక్షదుర్వినియోగం

హైదరాబాద్, జులై 25

నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో రు. 1.19 లక్షల దుర్వినియోగం చేయబడిందని సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నేడు శాసనసభలో చెప్పారు.

అక్కడ జరిగిన అక్రమాలను పేర్కొనే పిటిషన్ 1973 డిసెంబర్ 26 వ తేదీన అందింది. విచారణ కమిషన్ నివేదికకై వేచి చూస్తున్నాం అన్నారు.

నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, నెల్లూరు కన్సూమర్స్ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు 1974 ఏప్రిల్ 30 వరకూ శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షతన ఉన్నాయి. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షతన ఉంది.

వీరిద్దరూ 'ఆనం' కుటుంబానికి చెందిన వారు. ఈ రెండు సొసైటీలు ప్రస్తుతం వ్యక్తుల యాజమాన్యంలో ఉన్నాయి.

రొలుగుంట బ్యాంకులో రు. 76 వేలు మాయం

విశాఖపట్నం, జులై 25

రొలుగుంట గ్రామ సహకార బ్యాంకు ఇన్‌స్పెక్టరునుండి రు. 76000 అంతర్ధాన మయ్యాయి.

బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఎన్ సత్యనారాయణ పరారిలో ఉన్నాడు.

బ్యాంకు అధికార్లు రు. 85000 రుణం తెచ్చి జులై 19 న బ్యాంకులో డిపాజిట్ చేశారని ఇక్కడికి అందిన వార్తలు తెలిపాయి. చిల్లరనోట్లుగా మార్చేందుకు ఆ మొత్తం నుండి రు. 10 వేలు తీశారు. ఆ చిల్లర తీసుకవచ్చి చూసేసరికి ఈ మొత్తం గల్లంతయింది.

బ్యాంకుకు సంబంధించిన ఐదుగుర్ని అరెస్టుచేశారు. బ్యాంకు కార్యదర్శిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

ఈ బ్యాంకు అధ్యక్షుడే రెండు నెలల క్రితం ఎరువుల కుంభకోణానికి సంబంధించి అరెస్టుచేసి బైలుపై విడుదల చేశారు.

టన్ను చెరకు కనీస ధర రు. 130

ప్రభుత్వ పరిశీలన

హైదరాబాద్, జులై 25

చెరకు ఉత్పత్తి వ్యయం పెరిగిన దృష్ట్యా టన్ను చెరకు కనీస ధర రు. 130 ఉండా అని సఫాయి చేసే విషయం పరిశీలిస్తున్నామని రవాణా మంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీ నారాయణరెడ్డి (స్వతంత్ర) సావధాన తీర్మానానికి ముఖ్యమంత్రి తరపున ఆయన సమాధానమిచ్చారు. టన్ను చెరకు ధర రు. 150 గా నిర్ణయించాలని శ్రీ నారాయణరెడ్డి ప్రభృతులు డిమాండ్ చేశారు.

ఉత్పత్తి వ్యయం పెరిగిన విషయం ప్రభుత్వానికి తెలుసునని శ్రీ చొక్కారావు అన్నారు. కనీస ధర పెంచే విషయమై పరిశ్రమలశాఖతో వ్యవసాయశాఖ సంప్రదిస్తోందన్నారు.

ఏకపక్షంగా రేటుపెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని మంత్రి వివరించారు. ఏమైనా, అధిక దిగుబడికి అవసరమైనసూచనలతో, కింటాలేకు రు. 12 కనీస ధరగా నిర్ణయించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.

చెరకు అభ్యుదయ సిఫారసులు టన్నుకు రు. 135 నుండి రు. 140 వరకూ ధర నిర్ణయించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ సమర్పించిన నివేదికలో ఉందని చొక్కారావు అన్నారు. పరిశ్రమలశాఖకూడా సంప్రదించిన తర్వాత చెరకు ధర పెంపుకై కేంద్రానికి సిఫార్సు చేస్తామన్నారు.

యం. పి. బీహారీ తీరు

గత ఏడాది కేంద్రం కేటాయించిన దానికంటె ఎక్కువ రేటుకు ఇన్నారంచిన తర్వాత దేశ్, పీఠాక ప్రభుత్వాలు నిర్ణయించాయని శ్రీరాములు ప్రశ్నించారు అన్నారు.

ఇంతలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వానికి అధికారం లేదన్నారు. సభ్యులు చెప్పిన రెండు రాష్ట్రాల్లో చక్కెర ఫ్యాక్టరీ మేనేజిమెంట్లతో సంప్రదింపుల అనుసరణ ద్వారా ధర పెంచారని తెలిపారు.

ఆఫ్ఘన్‌కు భారత్ పూర్తి తోడ్పాటు

న్యూఢిల్లీ, జులై 25

ఆఫ్ఘనిస్థాన్‌పై కయ్యానికి కాలుదువ్వుతున్నట్లు భుట్టో చేసిన ప్రకటన గమనికమైనదైతే భారత్ సంపూర్ణ సామభూతి ఆఫ్ఘనిస్థాన్‌కే ఉంటుందని విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణ్‌సింగ్ నేడు లోక్‌సభలోచెప్పారు.

ఆఫ్ఘనిస్థానును ఆక్రమించుకునేఅక్కడ తమ సైన్యం ఎలాంటియ్యగలదని భుట్టో చేసిన ప్రకటనపై వచ్చిన అనుబంధ ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ

భుట్టో ప్రకటనను సంబంధించిన వార్తను పత్రికల్లో చూశానని, ఆ భుట్టో తీరానికి బెదరించే సాయధ దానిని "ప్రమాదకరం" భావించుకుంటున్నాను "ఈ ప్రాంతంలో శాంతి, సౌహార్దాలు అనుసరించాలి ఆశక్తి ఉన్నట్లు లేదు" అన్నారు.

ఖాతరు అను ప్రయోగించడం వినాశం ఉన్నందున ఘర్షణలు పాక్ చేసిన ఆరోపణ ఆన్యాయమైందని విదేశాంగశాఖ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ అన్నారు.

ఆ విషయానికి సంబంధించి ఏ మున్నా పూర్వం కాపాడాలన్నా అయినా ఉన్నం పలులో ఉన్నాయి. దానికితో సామాజిక సంబంధాలు పెట్టుకునేందుకు కృషిచేస్తున్నామని పాక్ ప్రభుత్వానికి అనుకూలమైనదన్నారు. ఖాకకోసం సంబంధిత ఉపయోగపడే సమస్యల శాంతికి భద్రత ఉన్నామని, నమ్మా ఉన్నాం దాన్ని మా, మా ఉద్యమక పాటిస్తామని స్పష్టం చేశారు.

మున్సిపల్ కార్మికుల మృతిపై న్యాయవిచారణకు డిమాండ్

శాసనమండలిలో శ్రీ కె. యల్. మహేంద్ర, శ్రీ గోవిందసింగ్‌లచే

హైదరాబాద్, జులై 25

పాతబస్తీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజిని శుభ్రపరుస్తుండగా ఇద్దరు మున్సిపల్ కార్మికులు మరణించటంపై న్యాయ విచారణ జరిపించవలసిందిగా నేడు శాసనమండలిలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. యల్. మహేంద్ర, కాంగ్రెస్ సభ్యులు శ్రీ గోవిందసింగ్ డిమాండ్ చేశారు.

311 వ నిబంధన క్రింద శ్రీ మహేంద్ర ఈ సమస్యను సభలో ప్రస్తావించారు. ఈ ఘటనపై మున్సిపల్‌శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఒక ప్రకటనచేస్తూ మరణించిన వారిలో ఒకరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే ఉద్యోగికాదని, రెండవ వ్యక్తి కార్పొరేషన్ ఉద్యోగి అయినప్పటికీ ఈనెల 15 వ తేదీనుండి పనులకు హాజరు కావటం లేదని చెప్పారు.

మంత్రి ప్రకటనను శ్రీ మహేంద్ర, శ్రీ గోవిందసింగ్‌లు ఖండించారు. మరణించిన కార్పొరేషన్ ఉద్యోగి డ్యూటీకి ఆరోజు హాజరయ్యాడని వారు చెప్పారు. డ్రైనేజీని శుభ్రపరిచేందుకు ఒకరిద్దరు కార్మికులను కార్పొరేషన్ పంపదని, ఒక బృందంగా మాత్రమే కార్మికులను పంపుతుందని మంత్రి చేసిన ప్రకటనను వీరిద్దరూ ఖండించారు.

ఇటువంటిపనులకు కార్పొరేషన్ ఒకరిద్దరు కార్మికులను పంపిస్తున్నదని తాము నిరూపించగలమని వారు చెప్పారు.

ఈ విషయంపై రికార్డులను కార్పొరేషన్ అధికారులు తారుమారు చేస్తున్నారని, ఇటువంటి పనులకు హాజరయ్యే కార్మికులకు రక్షణ కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలు తదితర అన్ని విషయాలపై న్యాయవిచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

డ్రైనేజీని పెద్ద స్వవసాయానికి మళ్ళించబడుతుండగా ఇందులో ఆవిరితో ఆదికారులు ఉమ్మిక్కవస్తున్నారని, ఇంకా శక్తివంతమైన వాయువులు డ్రైనేజ్‌లో ఏర్పడుతున్నవని శ్రీ మహేంద్ర చెప్పారు. దానితో మంత్రి శ్రీ సుబ్బారాయుడు ఏకీభవించారు.

ఇటీవల డ్రైనేజ్‌ని శుభ్రపరచే 410 మంది కార్మికులకు సంబంధించిన విషయమని, ఈ ఘటనపై న్యాయవిచారణ జరిపించాలని శ్రీ గోవిందసింగ్ డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై పోలీసు దర్యాప్తు జరుగుతున్నారని, మున్సిపల్ శాఖ కూడా విచారణ జరుపుతున్నదని డ్రైనేజీలో నుంచి సీటిని మళ్ళింపడం కార్మికుల భద్రతా చర్యలను తాను పరిశీలించగలనని మంత్రి హామీ ఇచ్చారు.

అయితే ఈ ఘటనపై న్యాయవిచారణ జరిపించవలసిన అవసరంలేదని మంత్రి చెప్పారు.

పశ్చిమ దేశాల్లో హర్షం

కమ్యూనిస్టుల స్వేచ్ఛకై డిమాండ్

ఏథెన్స్, జులై 25

గ్రీస్ సైనికముఠా పతనంపట్ల పశ్చిమ దేశాల్లో సంతోషం హర్షం ప్రకటించారు. కాని నూతనప్రభుత్వం గురించి జాగ్రత్తగా వ్యాఖ్యానిస్తున్నారు.

ఎవ్వరిని వదిలివేయకుండా ఉండే ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పాటుచేయాలని ఫ్రాన్స్‌లోని పెద్ద దినపత్రిక "లీమాండే" రాసింది. అంతర్యుద్ధ కాలంనుండి హింసలకూ, శిక్షలకూ గురైన గ్రీక్ కమ్యూనిస్టుల కిస్తున్న రాజకీయ జీవనాన్ని పునరుద్ధరించాలని కోరింది.

"దాసనూ, ప్రజాస్వామిక సంస్థలనూ కలిపెట్టిన వీరోచిత గ్రీక్ ప్రజలను" ప్రెంచి అధ్యక్షుడు గిస్కార్డ్ ప్రశంసించారు. ఫ్రాన్సు సన్నిహిత స్నేహం గ్రీస్‌కు ఉంటుందన్నారు.

కమ్యూనిస్టు రాజ్య పౌర ప్రభుత్వం వచ్చినందుకు గ్రీస్ నూతన రాజకీయ నాయకుడు కాన్‌స్టాంటిన్, ప్రధాని కరామన్లిస్‌లకు సంతృప్తి ప్రకటించారు.

గ్రీస్‌లో ప్రభుత్వం మారినప్పటికీ ప్రజాతంత్రప్రయాణం ఇంకా రావాల్సి ఉందని డెన్మార్కు విదేశాంగమంత్రి అన్నారు.

ఈ మార్పు పశ్చిమదేశాలో పాక్షిక రాజకీయ ఎంతో సంతృప్తినిచ్చింది.

మిగతా 2 వ పేజీలో

రామకృష్ణాపురంవద్ద కార్పొరేషన్ ఫ్యాక్టరీ ఏర్పాటు

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జులై 25

రు.7 కోట్లవ్యయంతో ఆంధ్రప్రదేశ్‌లోని రామకృష్ణాపురంవద్ద లో బెంకరలీ కార్పొరేషన్ కర్మాగారాన్ని నెలకొల్పాలని నిర్ణయించినట్లు నేడు లోక్‌సభలో ఉక్కుశాఖ ఉపమంత్రి శ్రీసుబోధ్ హన్సదా తెలిపారు.

ఈ కర్మాగారం రోజుకి 600 టన్నుల కోక్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఆంధ్రప్రదేశ్, యింకా పొరుగు రాష్ట్రాలలో యీ రకం కోక్‌కు వున్న గిరాకిని తీరుస్తుంది.

కర్మాగారం మేనేజ్‌మెంట్ను స్వయం ప్రతిపత్తికల కంపెనీకి యిస్తారు. కంపెనీకి కావలసిన పెట్టుబడిని సింగరేణి కాలరీస్ కంపెనీ, కేంద్ర ప్రభుత్వాలు 1:2 నిష్పత్తిలో పెడతాయి.

మకారియోస్‌కు గ్రీస్ నూతన ప్రభుత్వ గుర్తింపు

మొత్తం రాజకీయఖైదీల విడుదలకు నిర్ణయం

ఏథెన్స్, జులై 25

"సైప్రస్‌లో ఎన్నికైన చట్టబద్ధమైన అధ్యక్షుడిగా ఆర్చి బిషప్ మకారియోసును" గ్రీస్ ప్రభుత్వం గుర్తిస్తుందని నూతన పదేశాంగ మంత్రి మావ్రోస్ ప్రకటించారు.

గ్రీస్ నూతన జాతీయ ఐక్యతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా, ఉప ప్రధానిగా నిన్న ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు.

"మకారియోస్ తిరిగి వచ్చినపుడు అది మరో సమస్య. అది ఆయనకు సంబంధించిన వ్యవహారం" అన్నారు. "సైప్రస్‌పై జెనీవా చర్చలు సంపూర్ణ నిర్ణయాన్ని గ్రీస్ పూర్తిగా ఆమోదించింది. రాజ్యాంగ బద్ధ పరిస్థితి పునరుద్ధరించాలని ఈ తీర్మానంలో ఒక అంశం కోరుతోంది. దాన్ని అంగీకరిస్తున్నాం కనుక అధ్యక్షుడు మకారియోసును సైప్రస్ న్యాయమైన అధినేతగా గుర్తిస్తున్నాం" అని చెప్పారు.

సైప్రస్‌లో యీ పరిస్థితి మంగళవారం ఎంత తీవ్రంగా ఉందో ఈ నాటూ అలాగే ఉంది. ఈ సమస్య ప్రమాదకర స్థితి సృష్టించింది. ఎందుకంటే గ్రీస్, టర్కీలు ఎప్పుడు వాదోపవాదాలు సల్పుతాయి" అన్నారు.

"కాల్పుల విరమణ, ఆ దీవిలో సాధారణ స్థితి పునరుద్ధరణ కుదర్చేందుకు వీలైన భద్రతా సంఘ తీర్మానాన్ని మాత్రం జెనీవాలో చర్చించాలను మేమనుకున్నాం."

ద్వారానే శాంతియుత ఒప్పందాలు సాధ్యమని క్లెరిడిస్ అన్నారు. సైప్రస్ విభజనను ఎన్నటికీ అంగీకరించబోమన్నారు.

ఇలా ఉండగా పోవస్ వద్ద టర్కీ విమానాలు తమ డిస్ట్రాయర్ నౌకపైనే దాడి చేయగా 80 మంది మరణించారనీ, 41 మందిని ఇజ్రాయిల్ నౌక రక్షించిందనీ ఇజ్రాయిల్ రేడియో తెలిపిన విషయాన్ని టర్కీ రాజధానిలోని సైనికవర్గాలు విన్న ధృవీకరించాయి.

గ్రీస్ రాజకీయ ఖైదీల విడుదల

ఏథెన్సు సమ్మేళనంలో యాచోస్ దీవి లోని నిర్బంధ శిబిరం నుండి రాజకీయ ఖైదీలందరిని విడుదల జేయాలని గ్రీస్ నూతన ప్రభుత్వం గత మధ్యాహ్నం ప్రథమ సమావేశం నిర్ణయించింది.

రాజకీయ ప్రవాసులందరూ దేశానికి తిరిగి వచ్చేందుకు అనుమతిస్తామనీ, వ్యక్తుల ప్రయాణాలపై ఆంక్షలు ఎత్తివేస్తామని కేంద్ర మంత్రివర్గ సభ్యుడు చెప్పారు. దేశంలో తక్షణమే చట్టబద్ధ పాలన తిరిగి పునరుద్ధరించే విషయాన్ని మంత్రివర్గం చర్చించింది.

క్లెరిడిస్ హెచ్చరిక

నికోషియా, జులై 25

సైప్రస్‌లో గ్రీస్ టర్కిష్‌వారి మధ్య పోరాటం కొనసాగితే "స్వతంత్ర సైప్రస్‌ను రద్దుచేయవచ్చు"నని ఈ దేశానికి పదికోట్లకు మూడవఅధ్యక్షుడు క్లెరిడిస్ నిన్న హెచ్చరించారు.

ఉభయపక్షాలు ముందుగా తమకు సంబంధాల ప్రకటనకు కట్టుబడి ఉండాలని తమ ఉపాధ్యక్షుడు ప్రకటించారు. ఉభయ ప్రాంతాలలో నిన్న పోరాటం జరిగింది.

ఉభయ జాతీయుల మధ్య చర్చల

కోర్టు రూలింగ్‌కు నిక్సన్ ఆమోదం

శాన్‌క్లిమెంట్ (కాలిఫోర్నియా) జులై 25

సుప్రీంకోర్టు రూలింగ్‌కు కట్టుబడివుంటాననీ, మొత్తం 64 టేపులను సమర్పిస్తానని అధ్యక్షుడు నిక్సన్ నిన్న ప్రకటించారు.

"ఫలితం దూర నేను ఆశాభంగం చెందినప్పటికీ కోర్టు నిర్ణయాన్ని ఒప్పుకుంటాను, గౌరవిస్తాను" అని చేసిన ప్రకటనను టెలివిజన్‌లో నిక్సన్ లాయరు చదివారు.

నిక్సన్ ఆదేశానుసారం, వాటర్‌గేట్ జడ్జికి సమర్పించాల్సిన టేపులను వెంటనే సమర్పిస్తామని లాయర్ చెప్పారు.

సుప్రీంకోర్టు నిర్ణయాన్ని నిక్సన్ అంగీకరించకపోతే అది వినాశకరమనీ, అది కంపనము ఆయన ఎదుర్కోవలసి వస్తుందనీ పేర్కొన్నారు. అంతకు ముందన్నారు. కోర్టు నిర్ణయాన్ని తిరస్కరిస్తే అభిశంసనకు గురి నిక్సన్ తప్పుకోవడం కష్టమని తారిగోద్ద చాటు అన్నారు.

అమెరికా చరిత్రలోనే అత్యంత ఆరోగ్యకరమైన నిర్ణయాన్ని కోర్టుచేసిందని శాసనకర్తలు వ్యాఖ్యానించారు. రిపబ్లికన్లు, డెమోక్రాట్లలో చాలామంది కోర్టు తీర్పును హర్షించారు.

అభిశంసన చర్చ ప్రారంభం

నిక్సన్‌ను అభిశంసించే విషయమై ప్రతినిధుల సభ న్యాయవిచారణ కమిటీ గత రాత్రి బహిరంగచర్చ ప్రారంభించింది.

కోర్టు నిర్ణయాన్ని ఒప్పుకుంటూ నిక్సన్ ప్రకటించిన కొద్ది నిమిషాలకే మొదలైన ఈ చర్చలను దేశమంతటా టెలివిజన్ ద్వారా ప్రసారంచేశారు.

సభ్య ప్రారంభమైన కొంత సేపటికి భవనంలో బాంబులు పెట్టామని కొందరు బెదిరించటంతో చర్చ నిలిపివేయబడింది.

కోనార్ అంత్యక్రియలు

కలకత్తా, జులై 25

నిన్న మృతిచెందిన ప్రముఖ మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ కోనార్ భౌతికకాయానికి నేడిక్కడ అంత్యక్రియలు జరిగాయి.

ఆయన మృతికి సంతాప సూచకంగా నేటి మధ్యాహ్నం 2 గంటల నుండి రాష్ట్ర ప్రభుత్వం 1 రోజు సెలవు ప్రకటించింది.

పొలిట్ బ్యూరో సంతాపం

హరేకృష్ణకోనార్ మృతికి మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సంతాపం ప్రకటించింది. ఆయన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజంలకు తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపింది.

పోర్చుగల్ గుర్తింపు

లిస్బన్, జులై 24

తన వలసదేశాల్లోని ప్రజల హక్కులను గుర్తిస్తూ నేడిక్కడ పోర్చుగల్ ప్రభుత్వం ప్రకటన చేసింది.

ఉన్నతాధికారిపై హక్కుల తీర్మానం

సభా కమిటీ నివేదనకు లోక్‌సభ స్పీకర్ ఆదేశం

న్యూఢిల్లీ, జులై 25

జులై 31 అనుబంధ బడ్జెట్ ఫలితంగా పరోక్ష పన్నులు పెరిగిపోతాయని సెంట్రల్ ఎక్సైజ్‌బోర్డు అధ్యక్షులు శ్రీ జగజిత్‌సింగ్ చేసిన ప్రకటనను సభా హక్కుల కమిటీకి స్పీకర్ శ్రీ జి. యస్. ధిల్లాన్ నేడు నివేదించారు.

బోర్డు అధ్యక్షులు యీ ప్రకటన చేయలేదని ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ చెప్పినప్పటికీ ప్రతిపక్ష నాయకులు పట్టుబట్టటంతో సమస్యను సభా హక్కుల కమిటీకి స్పీకర్ నివేదించారు.

ఈ సమస్యపై విచారణ జరిగితీరాలని ప్రతిపక్షసభ్యులతోపాటు కొందరు కాంగ్రెస్ సభ్యులు కూడ డిమాండ్ చేశారు.

హక్కులతీర్మానాన్నియిచ్చిన మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ జ్యోతిర్మయి బాసు మాట్లాడుతూ, కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్ సలహాసంఘంలో బోర్డు అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలు స్పష్టంగా సభాహక్కుల ఉల్లంఘన కాగలదన్నారు. బడ్జెట్‌ను గురించి సభకు తెలియనప్పుడు పరోక్ష పన్నులు పెరిగిపోతాయని బ్లాక్‌మార్కెటీర్లకు, దొంగనిల్వదార్లకు సూచనప్రాయంగా తెలియచేయటం జరిగిందన్నారు.

ఈ సమస్య దాల తీవ్రమయినదని కాంగ్రెసు సభ్యులు శ్రీ భగవత్‌ఝా ఆజాద్ యస్. కె. సాల్వేలు అన్నారు. బోర్డు అధ్యక్షులు యీ వ్యాఖ్యలు చేయటం బడ్జెట్‌ను బయటపెట్టటమేనని శ్రీ ఆజాద్ అన్నారు.

సభాహక్కులకు నివేదించాలనే డిమాండును ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, యస్. యం. బెనర్జీ, మధులిమాయే, డి. విశ్వనాథన్, నాథ్‌పాయ్, సమర్‌గుహలు బలపరిచారు.

శ్రీ గణేష్ తన ప్రకటనలో పత్రికలలో వచ్చిన వార్తల బోర్డు అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఆయనంద బడ్జెట్‌పై వచ్చిన వ్యాఖ్యలు అధ్యక్షునివి కావని, పత్రికలవని చెప్పేందుకు ప్రయత్నించారు శ్రీ గణేష్ తెలిపారు.

విలేకరులను ఇలి పరువును చేస్తున్నారని, దానిని సభా హక్కుల కమిటీకి నివేదించాలని కోరారు.

దానిపై 40 నిమిషాలసేపు వాదప్రతివాదాల అనంతరం దీనిని సభా హక్కుల కమిటీకి నివేదిస్తున్నానని చెప్పారు. అధికారి తరఫున మంత్రిచేసిన ఖండనను పరిగణనలోకి తీసుకుని కమిటీ సమస్యను పరిశీలిస్తుంది.

అణుబాంబులు తయారు చేసే శక్తి

అణుబాంబులు తయారుచేసేశక్తి భారత దేశానికి వుందా? ఎప్పుడు బాంబులుతయారు చేస్తారు అన్న ప్రశ్నలు వూహాత్మకమైన ప్రశ్నలని లోక్‌సభలో రక్షణమంత్రి జగ్జీవన్‌రామ్ చెప్పారు.

సేవింగ్స్ డిపాజిట్లపై వడ్డీ పెంపు

న్యూఢిల్లీ, జులై 25

వివిధ రకాల సేవింగ్స్ సెక్యూరిటీలపైనా ప్రావిడెంట్‌ఫండ్‌పైనా ఇచ్చే వడ్డీని జులై 23 వ తేదీనుండి పెంచుతున్నట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

7 సంవత్సరాల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లపై ఇచ్చే సమ్ముదలేని వడ్డీని 5 శాతంనుండి 6 శాతానికి పెంచారు.

సర్టిఫికెట్ కాలం ముగియని వర్గంలో పెంచిన వడ్డీ రేటు ప్రస్తుత సెక్యూరిటీలకు వర్తిస్తాయి.

అలాగే 7 సంవత్సరాల సేవింగ్స్ సర్టిఫికేట్ (4 వ ఇష్యూ) వడ్డీని 8.25 శాతం నుండి 10.25 శాతానికి పెంచారు. దానిపై వచ్చే వడ్డీపై ఆదాయపుపన్ను వుంటుంది.

పోస్టు ఆఫీసు టైమ్ డిపాజిట్లలో వున్న సొమ్ములకు ఒక సంవత్సరముయితే 8 శాతం, రెండు సంవత్సరాలు అయితే 8.5 శాతం, మూడు సంవత్సరాలయితే 9 శాతం, ఐదు సంవత్సరాలయితే 10 శాతం వడ్డీ లభిస్తుంది. డిపాజిట్ కాలం ముగియనివర్గంలో ప్రస్తుతం వున్న వాటికి కూడా జులై 23 నుండి కొత్త వడ్డీ రేట్లను చెల్లిస్తారు.

ప్రావిడెంట్‌ఫండ్‌పై ఇచ్చే వడ్డీని ఆగస్టు ఒకటవ తేదీనుండి 5.8 శాతంనుండి 7 శాతానికి పెంచారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్‌ఫండ్ డిపాజిట్లకు యిచ్చే వడ్డీని కూడ పెంచారు. రు. 25 వేలవరకు వుండే డిపాజిట్లపై 7.5 శాతం, ఆపైమొత్తానికి 7 శాతం వడ్డీ లభిస్తుంది.

విశాలాంధ్ర

1974 జూలై 26 శుక్రవారం

నూతన పార్టీ

యు.పి., ఒరిస్సా మధ్యంతర ఎన్నికలలో గట్టి దెబ్బదిన్న అనంతరం మితవాద అభివృద్ధి నిరోధకులు, అవకాశ వాదులు రూపొందించిన రాజకీయ వ్యూహంలో భాగంగా భారతీయ లోక్‌దళ్ పార్టీ అవతరించింది. జనసంఘ్, సిండికేట్ లాంటి దేశ వ్యాపిత పార్టీలను నూతన పార్టీలో చేర్చుకునే ప్రయత్నం సఫలం కాలేదు. అయినా అట్టి ప్రయత్నం కొనసాగుతుందని నూతన పార్టీ నాయకులు ప్రకటించగా, నూతన పార్టీతో స్నేహ సంబంధాలు నిర్మించుకోగలమని జనసంఘ్ నాయకులు వాగ్దానం చేశారు.

ఏడు పార్టీల కలయికతో నూతన పార్టీ అవతరించినా, ఆ పార్టీల నాయకుల అందరి ఆమోదం దీనికి లేదని, ఆయా పార్టీలలో ఏర్పడిన చీలికలే విస్పష్టం చేస్తున్నాయి. భారతీయ క్రాంతిదళ్ నాయకత్వంలోని ఒక వర్గం 'జాట్ నియంత' చరణ్ సింగ్‌ను పార్టీనుండి బహిష్కరించింది. స్వతంత్ర పార్టీలో మసానీ ప్రభృతులు కొత్త పార్టీ ఏర్పాటును వ్యతిరేకం కాగా పిలూమోడీ ప్రభృతులు కొత్త ఉత్సాహంతో ఏర్పాటుకు అనుకూలంగా తీవ్ర కృషి సల్పారు. సోషలిజానికి ఏనాడో తిలోదకాలు వదలిన, అవకాశవాది రాజ్‌నారాయణ్‌తో, ఆ పార్టీలో ఒక బలమైన వర్గం విభేదించింది. ఇకపోతే నాలుగు పార్టీలతో బిజూపట్నాయక్ నాయకత్వానగల ప్రగతి పార్టీ మినహా మిగిలిన వాటిలో అనామక పార్టీలే. ప్రస్తుతం వున్న అవకాశాలనుబట్టి నూతన పార్టీ కొంత మేరకు యు.పి., ఒరిస్సా రాష్ట్రాలలో బలమైన శక్తిగా వుండవచ్చు.

నూతన పార్టీ రాజకీయ, ఆర్థిక విధాన ప్రకటన మితవాదంతో దుర్గంధ భూయిష్టంగా వుంది. "స్వేచ్ఛా వ్యాపారం" పునాదిగా ఈ పార్టీ విధాన ప్రకటన వుంది. ఆదాయపు పన్ను రద్దుచేసి ధనాఢ్యుల విశృంఖల దోపిడీకి రాచబాట పర్చబేదిగా ఉంది. ప్రణాళికలకు తక్షణం స్వస్తి చెప్పటం జరుగుతుంది. అలీన విధానం పేరుతో సోవియట్ యూనియన్‌కు మరింత చేరువుగా ప్రస్తుత ప్రభుత్వం ఉన్నదట. దీనిని నూతన పార్టీ సరిచేయ తలపెట్టిందట.

అప్రతిష్టపాలైనయీ శక్తులన్నీ అధికార దాహంతో ఒకే పతాకం క్రింద, ఒకే పార్టీలో చేరినా, పీఠిత్వాన్ని చేరటం అసంభవం.

రాష్ట్ర ఆహార కార్పొరేషన్ స్థాపన : ఒక పరిశీలన

శ్రీ కె.యల్. మహేంద్ర
ఎం.ఎల్.సి.

స్టేట్ పౌర సరఫరాల కార్పొరేషన్‌ను నెలకొల్పనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇంతకు పూర్వమే బిహార్ రాష్ట్రాలు స్టేట్ కార్పొరేషన్లను నెలకొల్పాయి. అవి విఫలమయ్యాయి. అప్పుడే మూడు రాష్ట్రాలు స్టేట్ కార్పొరేషన్లను నెలకొల్పాయి. భారత ఆహార కార్పొరేషన్ దేశ వ్యాపితంగా పని చేస్తోంది. వ్యక్తులు నిర్దిష్టంగానే అది నిర్వహించుతున్న తీరును బట్టి, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నడిచింది. ఆ మధ్య కాలంలో కొన్ని సమస్యలు ఏ మరవ కుండా ఎదుర్కొన్నది. పరిశీలించవలసి వుంది.

ఆహార కార్పొరేషన్ బియ్యం సేకరణ ధరపై 32 శాతం అదనంగా వేసి, బియ్యాన్ని అమ్మకాలకు విడుదల చేస్తోంది. ఈ పద్ధతిని ప్రతిపాదరు ప్రశ్నిస్తున్నారు. వర్తకులు యీ అంశాన్ని ఉటంకించి, ప్రభుత్వరంగ వాణిజ్యంపై దాడి చేస్తున్నారు. అంతకంటే తక్కువగా బియ్యం సరఫరా చేస్తామని వారు ప్రచారం చేస్తున్నారు. దీనికి ప్రభుత్వంగాని, భారత ఆహార కార్పొరేషన్ గాని సంతృప్తికరమైన సమాధానం యివ్వలేదంలో విఫలమయ్యారు.

భారత ఆహార కార్పొరేషన్ యీ క్రింద పేర్కొన్న విధంగా, బియ్యం పంపిణీకి ఖర్చులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

రవాణా చార్జీలు	రు. 3.50
గోడౌన్ నుండి బియ్యం విడుదలకు అయ్యే ఖర్చులు	రు. 0.50
ఇను నిలవపాటు విలువ చేసినందుకు ఖర్చులు	రు. 1.84
రవాణాలోను, స్టోరేజిలోను నష్టం	2.15
ఆహార కార్పొరేషన్ నిర్వహణ ఖర్చులు	రు. 1.80
8½ శాతం చొప్పున 6 నెలలకు అయ్యే వడ్డీ	రు. 5.50
1 శాతం అమ్మకం పన్ను	రు. 1.60
టర్నోవరుపై పన్ను	రు. 0.35
మొత్తం రు.	17.06

భారత ఆహార కార్పొరేషన్ వ్యాపార నిర్వహణపై రు. 1.80లు వసూలు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం పి విధమైన నిర్వహణ బాధ్యతలు లేకుండానే రు. 2.00లు వసూలు చేస్తోంది. వినియోగదారులు పెద్ద మొత్తం వసూలు చేయ్యడం ఏ విధంగా న్యాయ సమ్మతం అవుతుంది.

పై ప్రతిపాదనలను సరిచూస్తే, బియ్యం అధికంగా సేకరించి విక్రయిస్తే బియ్యం సేకరణ పై టార్గెట్ ప్రకారం రు. 17.06లు ఎక్కువ అవుతుంది.

రాష్ట్ర ప్రభుత్వానికి పైన పేర్కొన్న విధంగా వసూలు చేయడం వల్ల 1965-66 నుండి 1973-74 సంవత్సరాంతానికి రు. 6.66 కోట్లు సంపాదించింది. వినియోగదారులే యీ మొత్తాన్ని చెల్లించవలసి వచ్చింది.

ఆహార కార్పొరేషన్ కొన్ని క్వాలిటీ ప్రమాణాలను తప్పనిసరిగా అమలు జరుపు తున్నందువల్ల బియ్యంలో తేమ వుండవలసిన దానికి, సరఫరా విధానంలో కొంత మొత్తాన్ని కోత పెడుతుంది.

ఇందువల్ల కలిగే నష్టాన్ని వినియోగదారుకి ఆదనంగా వేయడానికి ఆదుకు, రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తోంది. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి గత సంవత్సరం ఎంతో రు. 1.4 కోట్లు లభించింది.

అదేవిధంగా సూయూఖాగా విధించే పన్నులు కారణంగా, రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాల్లోను సంవత్సరానికి రు. 1 కోటికి కొద్ది తక్కువగా మొత్తం రు. 8.26 కోట్లు సంపాదించింది. ఈ భారాన్నంతా వినియోగదారులే భరించవలసి వస్తోంది.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి కొన్ని పద్ధతులను నిర్ణయించింది. కార్పొరేషన్ ఆ పద్ధతులకు కట్టుబడి వుంటుందని భావించవచ్చును.

ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి ప్రతిపాదించిన కొన్ని విధానాలు, కేంద్రం ఆమోదించలేదు. రాష్ట్ర ప్రభుత్వం సవరించిన విధానాన్ని అవలంబించి రాష్ట్రకోటాను సేకరించింది.

రాష్ట్ర కార్పొరేషన్‌ను నెలకొల్పితే, ప్రయోజనాలకు వర్గాల ప్రభుత్వ నిర్ణయాలలో తమ పలుకుబడిని ఉపయోగించి, మిల్లుకార్లు, వివిధ వ్యాపారుల ప్రయోజనాలను సంరక్షించుకొనగా, తమ స్వంత రకం బియ్యాన్ని కొనిపించే ప్రమాదం వుంది.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీగా వ్యవహరిస్తున్న ఆహార కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వాలు యీ సంవత్సరం సుమారు 7 లక్షల టన్నుల బియ్యం సేకరించాయి. వివిధ రాష్ట్రాలు తమ స్వంత కార్పొరేషన్లను నెలకొల్పుకుంటున్న యీ తరుణంలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర కార్పొరేషన్‌ను నెలకొల్పడాన్ని స్వాగతించదగినదిగానే సమర్థిస్తారు.

రాష్ట్ర కార్పొరేషన్ నెలకొల్పబడితే ఇంత పెద్ద వ్యాపారాన్ని అది నిర్వహించగలదని, భవిష్యత్తులో యింకా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తుందని భావిస్తారు.

కాని రాష్ట్ర ప్రభుత్వం లోగడ ప్రకటించిన కొన్ని విధానాలపై యిప్పుడు తిరిగి విచారణ అవసరమని వుంది. వినియోగదారులపై ప్రస్తుతం విధించబడుతున్న భారాన్ని అను కొనసాగించకూడదు. వాటిని యింకా అధికం చేసే సాధనంగా స్టేట్ కార్పొరేషన్ తయారు కారాదని ఆ విధానంలో స్పష్టం చెయ్యాలి.

రాష్ట్ర కార్పొరేషన్ స్థాపన లక్ష్యం ఉత్పత్తిదారు, వినియోగదారు ప్రయోజనాలను కాపాడేదిగా వుండాలేతప్ప ఉత్పత్తిదారు, వినియోగదారుపై వినిమయంపై కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం తెచ్చిపెట్టే సాధనంగా వుండరాదు.

మంగళగిరి శానిటోరియం కార్మికుల ప్రదర్శన

మంగళగిరి, జూలై 24

మంగళగిరి టి.బి. శానిటోరియం పైద్యోద్యోగుల యూనియన్ కార్మికులంతా నేట ఉదయం సూపరింటెండెంట్ ఆఫీసుముందు ప్రదర్శన జరిపారు.

అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఏ.పి. వైద్యోద్యోగుల యూనియన్ పిలుపుమేరకు ఈ ప్రదర్శన జరిగింది. అనంతరం అక్కడ జరిగిన సభలో యూనియన్ కార్యదర్శి శ్రీ యం. జయరావు ప్రసంగించారు.

ఇక్కడి కంటింజెన్సీ సిబ్బందికి గత ఏడునుండి జీతాలు అందలేదు. ఈ విషయం అధికార్ల దృష్టికి ఎన్నోసార్లు తెచ్చినా ఫలితం లేకపోయింది.

కొత్తగూడెంలో రిలే నిరాహార దీక్షలు

కొత్తగూడెం, జూలై 24

ఏ.పి.టి.యు.సి. పిలుపు మేరకు కొత్తగూడెం పట్టణ ప్రైవేటు యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన ఏ.పి.యస్. ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్, విద్యార్థి సమాఖ్య, యువజన సమాఖ్య, మునిసిపల్ వర్కర్స్, వ్యవసాయ కార్మిక సంఘం, హోటల్ వర్కర్స్ యూనియన్‌లు ఈ నెల 20, 21, 22 తేదీలలో అధికధరలకు నిరసనగా రిలే నిరాహారదీక్షలు జరిపారు.

22వ తేదీ నిరాహార దీక్షలో కొర్ర చంద్రరావు, దండా సూర్యనారాయణ, కోట వెంకన్న, మండల్లి రామస్వామి, కొర్ర కోటయ్య, సిరాపు సత్యనారాయణ, గొను సూర్యనారాయణ, ఆడికొండ సుబ్బారావు, గద్దాల లాజరస్ పాల్గొన్నారు.

నిరాహార ప్రదీక్ష తరవుర పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి కె.వి. రమణారావు, అర్జన్ సింగ్ వెంకటేశ్ ఎమ్. శ్రీనుం, ఎ.కె. ఉమమాలప నాయకులు దూసరపూడి నిరాంజనజాను, ప్రవర్తి శేషయ్య, ఫుడ్ కార్పొరేషన్ గోదాముల్ హమాలీ యూనియన్ తరపు జి. సూర్యారావు మొదలగువారు వానివ్యాస్కారికి 14 కోర్కెలతో కూడిన విజ్ఞాపన పత్రం సమర్పించారు.

"సత్యనారాయణరెడ్డి భవన్" నిధులు

ఏ.పి.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కపర్ది విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 24

"సత్యనారాయణరెడ్డి భవన్" పేరిట ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఇక్కడ తన స్వంత భవనం ఏర్పరచుకుంది. హిమాయత్‌నగర్‌లో ప్రస్తుతం ఏ.పి.టి.యు.సి. కార్యాలయమున్న భవనాన్ని ఏ.పి.టి.యు.సి. నిర్వాహకులు రు. 1,01,900 లకు కొనుగోలు చేశారు. ఈ నెల 20వ తేదీన "సత్యనారాయణరెడ్డి భవన్" పేరిట రిజిస్ట్రేషన్ చేసినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.వి.ఎన్. కపర్ది తెలియజేస్తున్నారు.

ఈ భవనాన్ని కొనడానికి విరాళాలిచ్చి తోడ్పడిన సింగ్ కోల్ కార్మిక సోదరులకు, అనివార్య కారణాలంచ వల్ల రిజిస్టర్ చేయించలేకపోవడంవలన కొంత డబ్బు అప్పుగా ఇచ్చిన శ్రీ మోహన్ కుమార్ శ్రీ కపర్ది కృతజ్ఞతలు తెలిపారు.

ఆయన ప్రకటన యిలా వుంది:

కార్మికవర్గం చేసిన విజ్ఞప్తి మేరకు ఈ క్రింది విరాళాలు పంపిన ఈ దిగువ యూనియన్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

తూర్పుగోదావరి జిల్లా మోటారు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ అమలాపురం రు. 900; నిజామాబాద్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఎంప్లాయీస్ యూనియన్, నిజామాబాద్ రు. 48, నిజామాబాద్ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిజామాబాద్ రు. 81, సిర్పూర్ జూటిరి మాన్యుఫాక్చరింగ్ వర్కర్స్ యూనియన్ రాజమండ్రి రు. 216, గ్రీవ్ వర్కర్స్ యూనియన్, రాజమండ్రి రు. 45, నిటవరం లేబరు యూనియన్ నిటవరం రు. 2000, స్టేట్ బ్యాంక్ ఎంప్లాయీస్ కొత్తగూడెం రు. 50, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం రు. 80.

(9) జూట్ లేబర్ యూనియన్, ఏలూరు రు. 1400; (10) శ్రీ సత్యనారాయణ రాక్ వర్కర్స్ యూనియన్, నిడదవోలు రు. 116; (11) అక్కయ్యపాలెం టెక్స్‌టైల్ షాప్ అండ్ వర్కర్స్ యూనియన్, తణుకు రు. 400; (12) తణుకు తాలూకా ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్, మార్టేరు, రు. 100; (13) తూర్పు గోదావరి జిల్లా పొంగ్రి వర్కర్స్ యూనియన్, పెనుగొండ రు. 50; (14) ఆంధ్రప్రదేశ్ ఐ.ఎల్.టి.తిరుపతి వర్కర్స్ యూనియన్, కొవ్వూరు రు. 300 (15) కరీంనగర్ జిల్లా మునిసిపల్ వర్కర్స్ యూనియన్, జగిత్యాల (రాంది) రు. 100 (16) బీడీ కార్మిక సంఘం, కరీంనగర్ జిల్లా కోరుట్ల రు. 1900 (17) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం, ఇల్లెందు బ్రాంచి రు. 7000 (18) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రామకృష్ణాపురం బ్రాంచి రు. 7000 (19) ఆంధ్రప్రదేశ్ ఐ.ఎల్.టి.డి. కంపెనీ వర్కర్స్ యూనియన్, గుంటూరు రు. 5000 (20) ఆంధ్రప్రదేశ్ ఐ.ఎల్.టి.డి. కంపెనీ వర్కర్స్ యూనియన్, చీరాల రు. 1000 (21) ఆంధ్రప్రదేశ్ ఐ.ఎల్.టి.డి. కంపెనీ వర్కర్స్ యూనియన్ (గోవ) గుంటూరు, 1000 (22) ఆదోని టెక్స్‌టైల్ లేబరు యూనియన్ ఆదోని రు. 1000 (23) ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ రు. 10, (24) ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ కొవ్వూరు డిపో రు. 100, (25) జిల్లా పరిషత్ అండ్ లోకల్‌బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ కరీంనగర్ రు. 200లు. (26) ఎ.పి.యస్. ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ డిపో రు. 50 లు. (27) టి.కె. త్రిపుర్ల ద్వారా రు. 12500 — మొత్తం రు. 48820.

అప్పులు

ఇప్పటికి సత్యనారాయణరెడ్డి భవన్ కింద అయిన దేమిటి, రిజిస్ట్రేషన్ వగైరా ఖర్చులకింద ఆయిన డెవేను మంది రు. 1,01,900 చెల్లించటం జరిగింది. ఈ మొత్తం పూర్తవడానికి పైన పేర్కొన్న విరాళాలు పోగా ఈ దిగువ రీతిని అప్పులు చేశాం:

(1) శ్రీ ఎం.వి. భద్రం (విశాఖపట్నం) ద్వారా రు. 5000, (2) శ్రీ జి. నాగయ్య (గుంటూరు) ద్వారా రు. 3000 (3) ఎ.పి. ఎస్. ఆర్. టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.వి. రంగారావు రు. 10 000. (4) సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ హైదరాబాదు రు. 15000, (5) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు అసోసియేషన్ హైదరాబాద్ రు. 10,000 (6) నవభారత్, జనరల్ ట్రేడింగ్ వర్కర్స్ యూనియన్ గుంటూరు రు. 1000 (7) ఉత్తర ఆంధ్రా టుబాకో కంపెనీ వర్కర్స్ యూనియన్ గుంటూరు రు. 1000, (8) నేషనల్ టుబాకో కంపెనీ వర్కర్స్ యూనియన్ రు. 1000, (9) సోలికిట్ టోబాకో సంఘం కంపెనీ వర్కర్స్ యూనియన్, గుంటూరు రు. 1000, (10) (11) గుంటూరు పట్టణ హమాలీ కార్మిక సంఘం (గుంటూరు) రు. 1000, ప్రధాన కార్యదర్శి ద్వారా ఇతర (శ్రేయోభిలాషుల ద్వారా రు. 10,000) — మొత్తం అప్పు రు. 58 000.

ఆ పై యూనియన్లు వాగ్దానాలు చేశాయి. కాని రిజిస్ట్రేషన్ వ్యవధిలోగా తమ తమ విరాళాలు పంపలేకపోయాయి. ఆ కారణంగా పెద్ద మొత్తాలు అప్పులు చేయవలసివచ్చింది. ఈ అప్పులు ఎ.పి.టి.యు.సి. కి అనుబంధించిన సంఘాలనుండే కాక, మన ఉద్యమ కార్యకర్తలద్వారాను మన ఉద్యమంపట్ల అభిమానం కొద్ది సానుభూతిపరులు ప్రకటించిన సంఘాలనుండి సేకరించాము. ఆ విధంగా వ్యవధిలోగా భవనాన్ని రిజిస్టరు చేయించుకొనుటకు ఎ.పి.టి.యు.సి.కి తోడ్పడి, అడ్డి కొంతలో కాలం గడపాల్సిన ఆశక్తాన్ని తప్పించి, ఎ.పి.టి.యు.సి.కి అనుకూలురాలికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

అనుబంధ యూనియన్లు వెనువెంటనే తమ తమ విరాళాలను ఎ.పి.టి.యు.సి.కి పంపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నమయానికి ఆదుకున్న వారి అప్పులను వెంటనే తీర్చి వేసి మన పరువుని నిలబెట్టుకొనే అవకాశం కలగ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కార్మికవర్గ అవగాహన ప్రకారం అనుబంధ సంఘాలు ఆయా యూనియన్ సభ్యత్వం మేరకు కనీసం సభ్యుడు ఒక్కొక్కరు రూపాయి చొప్పున విరాళం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మనం కొనుగోలు చేసిన భవనం కొన్ని కళాశాల క్రితం నిర్మింపబడింది. దీనిని నివాస యోగ్యం చేయడానికి మరో రు. 25 వేలు అయినా వెంటనే ఖర్చు పెట్టాల్సి ఉన్నది. ఈ మేరకు సమాచారం చేయకలిగ శక్తి అక్కరా మనకు ఉన్నాయి. కావలసినవల్లా మీరు మీ మీ యూనియన్ల సభ్యత్వానికి అనుగుణ్యంగా విరాళాలను వెంటనే అందచేయడమే. దీనికి వెంటనే కదలి మీ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తారని ఆశిస్తున్నాను.

అధికధరల వ్యతిరేక ప్రదర్శనలు

రాజమండ్రి, వినుకొండ, నిడదవోలు పట్టణాలలో

రాజమండ్రి, జూలై 24

అధిక ధరలకు వ్యతిరేకంగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 21వ తేదీన ఇక్కడ పెద్ద ప్రజా ప్రదర్శన జరిగింది.

సాయంత్రం కోటగుమ్మం ఆంధ్ర కేసరి పార్కువద్ద అఖిలపక్ష కమిటీ అధ్యక్షుడు శ్రీ వరదా బ్రహ్మానందం అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

స్పిన్నింగ్‌మిల్లు వర్కర్స్ యూనియన్ అర్జన్ సింగ్ కార్యదర్శి శ్రీ చొల్లంగి సుబ్బారావు సభకు విషయ వివరణం చేశారు.

కాంగ్రెసు నాయకులు శ్రీ గ్రొవ్విడి లింగరాజు మాట్లాడుతూ "ప్రభుత్వం బియ్యాన్ని సగం తనకిచ్చి, మిగతా సగం మిల్లరు ఇష్టం వచ్చినట్లు అమ్ముకోవచ్చునన్న ద్వంద్వ విధానం అవలంబించడం వల్లనే ఈ ధరలు పెరుగుతున్నాయని విమర్శించారు.

రోజుకి 1500 బస్తాలకి తక్కువ లేకుండా మంది బియ్యం కేజీ, 1.25 మించకుండా పట్టణంలో పంపిణీ చేయాలి. అంతే కాని నెలకి 10 కిలోలు పంపిణీ చేయాలనే పద్ధతి పనికాదు. వర్తకులతో లాలూచీ వ్యవహారం జరిపే విధానం కొనసాగినంతకాలం యిది తప్పదు అన్నారు.

అఖిలపక్ష కమిటీలో వాలంటీర్లుగా చేరి స్వేచ్ఛాయుత్తిని ఉద్యమవతం చేయాలి. జనం త్యాగానికి సిద్ధం కావాలి అన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముక్కపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ గత పాతికేళ్ళుగా కాంగ్రెసు, ఆంధ్ర ముఖ్యమంత్రులూ అందరూ ధరలు తగ్గిస్తామని వాగ్దానాలు చేస్తూనే వున్నారు. కాని ధరలు పెరుగుతున్నాయి. ఈ ధరల తగ్గింపు కేవలం ఒక పార్టీ వల్ల కాదు. కావలసింది అంతా ఆచరణ కావాలి, ప్రజలంతా ఒండి తిరగాలి గాంధీజీ ఆశించారు. ఆయన కోర్కెల సిద్ధించడానికి తిరిగి గాంధీ పోరాట విధానాలు అవలంబించాలి. అవినీతి, బ్లాక్ మార్కెట్టు అంతరించడానికి వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు.

సామాన్య ప్రజలు ధరల తగ్గింపు కోసం గాదు, ఉద్యోగులు అర్థినొక్కి వ్యతిరేకం గాను సమైక్యంగా పోరాడి విజయం సాధించాలి, లేదా తిరసరంగా పెట్టుబడిదారుల ఆత్మహత్యలు చేయకుండా దుర్గతి తప్పదు. త్యాగాలు లేకుండా సాధించలేము అన్నారు.

అనంతరం కేజీ బియ్యం 1.25 లకి అమ్మించాలి, రాజమండ్రి పట్టణానికి రోజుకి 1500 బస్తాల బియ్యం కేటాయించాలని, సర్కారు పంపిణీలో మూకీ టోకాలు ఫలితం సేవల విధాలో పనిలలో తిరగవాలని తీర్మానించారు.

కార్యదర్శి శ్రీ పాలిశెట్టి సుబ్బారావు, వినుకొండ తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వి. కిరణ్‌ప్రసాద్, వినుకొండ పట్టణ పంచాయితీ సభ్యులు శ్రీ షేక్ జానీబాషా, తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కంచుపాటి నాగభూషణం నాయకత్వం వహించారు.

ప్రదర్శకులు, కమ్యూనిస్టు పార్టీ జిందాబాద్, బియ్యం కిలో 1.15 పైసలకు అమ్మించాలి, మనిషికి 10 కిలోల బియ్యం యివ్వాలి, గ్రామ, గ్రామాన చౌకడిపోలు పెట్టాలి. కంట్రోలు ధరలకు బట్టలను సప్లై చేయాలి. కల్తీలను అరికట్టాలని నినాదాలిచ్చారు.

వినుకొండ పట్టణానికి 15 మైళ్ళ దూరంలో గల మాచుమూల గ్రామం నుండి శ్రీ షేక్ హుస్సేన్ నాయకత్వాన స్త్రీ, పురుషులు 100 మంది ఎర్రజెండాలు చేబూని కాలి నడకన బయలుదేరి నినాదాలిచ్చుకుంటూ, సంగం, పెద్దయాలు, పెదకంపాడు మొదలైన గ్రామాలలో ప్రచారం చేస్తూవచ్చి ప్రదర్శనలో పూర్తిగా పాల్గొన్నారు.

వినుకొండకు 6 మైళ్ళ దూరంలో గల కంభంపాడు గ్రామం నుండి శ్రీ వెంకటప్పారావు నాయకత్వాన ఎర్ర జెండాలు తీసుకొని నినాదాలిస్తూ కాలి నడకన వచ్చి 30 మంది పూరిగింపుల్లో కలిశారు.

ప్రదర్శకులు తాలూకా ఆఫీసుకు వెళ్ళి తహశీల్దారుకు కలిసి మహజరు సమర్పించారు. తహశీల్దారు శ్రీ తిరుపతిరాయుడు తనచేతనైనంత చర్య చేస్తానని, తనకు మించిన వాటికి ప్రభుత్వానికి రిపోర్టు వ్రాస్తానని హామీ యిచ్చారు.

సెంటర్‌లో జరిగిన బహిరంగసభకు వినుకొండ పంచాయతీ సభ్యుడు శ్రీ షేక్ జానీబాషా అధ్యక్షత వహించారు. 1000 మందిపైగా ప్రజలు హాజరైనారు.

ఈ బహిరంగసభలో శ్రీ బాలిరెడ్డి సుబ్బారావు, వి. కిరణ్‌ప్రసాద్, వెంకట్రావు, యువజన సంఘ కార్యకర్త రహీం, వినుకొండ పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వి. సీతయ్యలు ప్రసంగించారు.

నిడదవోలు

నిడదవోలు, జూలై 24

ఈ నెల 21వ తేదీన నిడదవోలులో అధిక ధరల వ్యతిరేక అఖిలపక్ష సమితి ఆధ్వర్యాన పట్టణ కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, ఇంకా యితర ప్రజా సంఘాల ఆధ్వర్యాన స్థానిక గౌరీశంకర్ సెంటర్‌లో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెన్నా పుల్లారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సమావేశములో శ్రీ హారిక్రిష్ణ శాస్త్రి పుట్టా హరికిషన్ ప్రభుత్వ విధానాల ఫలితంగా ధరలు పెరుగుతున్నాయని అంతా వివరించి కట్టడి చేయాలని వివరించారు. సూర్యప్రకాశ్ నాయకులు శ్రీ గూండ్రు ప్రభాకర్, మద్దుకూరి నారాయణ, శ్రీ సుబ్బారావు, డి. సూరయ్య, మొదలైనవారు పాల్గొన్నారు. కొవ్వూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి.వి. నరసింహ ఎమ్మార్ ఆధ్వర్యాన ఎర్రజెండాల తిన్నా ఎ. సందేశాల్ని చేశారు. ఈ క్రింద బ్యారోలో అఖిలపక్షకమిటీ ప్రసంగించారు.

కాకినాడ ఎ.ఐ.టి.యు.సి.ఎస్.రాజు, శ్రీ వెన్నాపు రప్పు భాస్కరరావు (కాంగ్రెసు), శ్రీ టి.వి. రత్నం (కన్వీనరు)కమ్యూనిస్టు, శ్రీ సామన ప్రకాశరావు, శ్రీ పి. సూరయ్య పైబర్స్ యూనియన్, శ్రీ గ్విబ్బల వెంకన్న బార్ వర్కర్స్ యూనియన్, శ్రీ బి. రత్నరాజు యువజన సమాఖ్య.

ఇంకా మరికొందరిని కోఆప్ట్ చేసుకోవాలని తీర్మానించారు, సభలో ఈ క్రింది తీర్మానం చేశారు.

రోజు రోజుకు నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్నందున ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలేనని ఈ సభ భావిస్తున్నది. అవి నిత్యజీవితావసర వస్తువులు బియ్యం, నూనెలు, కిరోసినాయిలు, పప్పులు కార్డుమీద ఇవ్వాలి. ప్రతి కుటుంబానికి పెద్దవారికి 5 కేజీలు అన్ని రకాల కార్డులకు బియ్యం ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు.

అల్బేనియా వక్రభాష్యాలు

వియన్నా, జూలై 25

సైప్రస్ సంక్షోభానికి అల్బేనియా అతి విచిత్రమైన భాష్యం చెప్పింది.

"అంతా అయిపోయిన తర్వాత కొందరిలో మాదిరిగా శాంతి దూతల్లాగా అక్కడికి పోటుమేయడానికి" అగ్రరాజ్యాలు రెండూ ఆ సంక్షోభం సృష్టించాయని పార్టీ పత్రిక "జెరి పాపుల్లిట్" రాసింది.

మకారియోస్

(1వ పేజీ తరువాయి)

ఆనందాన్ని కలిగించిందని నాటో సైనిక కూటమి ప్రధాన కార్యదర్శి జోసెఫ్ లన్స్ అన్నారు.

1968 లో విధింపబడిన సాంకేతిక సాయాన్ని గ్రీసుకు తిరిగి యిచ్చే అవకాశ ముందన్న ఆశాభావాన్ని పశ్చిమ జర్మనీ ప్రకటించింది.

అయితే, స్విట్జర్లాండ్ పత్రిక హెరిన తన వ్యాఖ్యానంలో "ఈ రోజు విజయులెవ్వరు, పరాజితులెవ్వరు" అనే గ్రీసు వాపించును ఉటంకించింది.

సెన్సార్ లేకుండా పత్రికలు!

ఏడుసంవత్సరాల పైనికపాలన తర్వాత గ్రీసు రాజధాని ఏథెన్స్ పత్రికలు సెన్సార్ లేకుండా ప్రచురించబడ్డాయి.

సైనిక నియంతలు రూపొందించిన పత్రికల సెన్సార్ నిబంధనలు నిన్నటినుంచి రద్దుచేసినట్లు ప్రత్యేక సమాచార శాఖ ప్రకటించింది.

ఏడు సంవత్సరాలుగా సైనిక పాలనలో అజ్ఞాతంలో వున్న "గ్రీకు వామపక్ష పత్రిక "ఎన్ఫైరమైన్" ఆవ్రోగి ప్రచురణకు వచ్చింది. మళ్ళీ రాజ్యాంగంలో విధానాలు మార్చాలని, పూర్వపు ప్రభుత్వాన్ని వెంటనే రాజీనామా చేయాలని పత్రిక పేర్కొన్నది.

సుగాలీలపై

భూస్వాముల గూండాల దాడి

కరువులపల్లిలో శ్రోత్రియం భూములనుండి బేదఖల్ చేయించేందుకై కుట్ర

అనంతపురం, జూలై 25

అనంతపురం జిల్లా, హిందూపూర్ తాలూకా కదుపులపల్లిలో స్థానిక భూస్వాముల గూండాలు సుమారు 400 మంది యీ నెల 20వ తేదీ ఉదయం స్థానిక సుగాలీ తండాపై మారణాయుధాలు, గొడ్డళ్ళు, కొడవళ్ళతో స్త్రీలు, పురుషులు, పిల్లలు అనే విచక్షణలేకుండా దాడిచేశారు. గూండాలలో కొందరు జమ్ములమీద వచ్చారు. ఆ సమయంలో వారు పొలాలకు వెడుతున్నారు.

గూండాల దాడిలో వారు రోడ్డుపైన అక్కడికక్కడే పడిపోయారు. అయినప్పటికీ గూండాలు సుగాలీల ఇంటిలోకి చొరబడి గూండాలు పిల్లలు, స్త్రీలతోసహా తీవ్రంగా కొట్టారు. ఒక సుగాలి మహిళను భూస్వామి గూండాలు వివస్త్రను చేసి మానభంగం చేసినట్లు కూడా తెలియవచ్చింది.

వరిగ్గా యిదే సమయానికి పోలీసులు వచ్చి, సుగాలీలపై కాల్పులు జరపగా, ఒక సుగాలీ పురుషునికి ఉదరవక్ష జుగ్గులలోకి దూసుకుపోయింది, ఇంకొకటి కడుపులో దూసుకుపోయింది. సుగాలీ వ్యక్తికి కాలు మీద తగిలింది.

భూస్వాముల గూండాల దెబ్బలు తగిలింది తేలికేమి తెలియలేదు. మధ్యాహ్నం 12గంటల వేళకు సుగాలీలందరూ సమీకృతులైనావాసే, భూస్వాముల గూండాలు వెళ్ళిపోయారు.

తర్వాత సుగాలీలు తీవ్రంగా గాయపడిన 51 మందిని పెనుకొండ తాలూకా ఆసుపత్రికి తీసుకురాగా, డాక్టర్ వారికి చికిత్స చెయ్యలేదు. డాక్టరు గాయపడినవారిపట్ల అమానుషంగా ప్రవర్తించటమే కాక, వారిలో కొందరు సుగాలీలను అంతంచేయడానికి కత్తి పట్టుకుని వెళ్ళినా, ఆయనను అడ్డుకోవడానికి సుగాలీలు ఎవరిపైనా చేయలేదు.

తర్వాత పోలీసులు తీవ్రంగా గాయపడిన సుగాలీలను ఇంటికి చికిత్సకై పెనుకొండ ఆసుపత్రికి తీసుకుపోయారు. పిల్లలు మరియు గాయపడిన 16 మందిని అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎవరు ఆసుపత్రిలో విచారణ జరిపారు. ఇంకా గాయపడిన మంది గాయపడ్డారు.

తర్వాత గ్రామంలో భూస్వాముల పోలీసులతో కుమ్మక్కై రెండవరోజు రాత్రి తమపై గూండాలచేత సుగాలీలపై దాడులు చేయించారు. సుగాలీ తండాకు చెందిన ఒక యింటిని తగలబెట్టారు, ఇది కూడా పోలీసు బలం తెలుసును.

కదుపులపల్లి గ్రామంలో తరతరాలనుండి సుమారు 500 సుగాలీ కుటుంబాలు ఒక శ్రోత్రియం భూమిని దున్నుతుని, అందులోని పంటలను అనుభవిస్తూ, శ్రోత్రియందారులకు నామమాత్రమైన శిస్తు చెల్లిస్తున్నారు. కాని సుగాలీలను తొలగించాలని శ్రోత్రియందారులు ఆ భూమిని భూస్వాములకు అమ్మివేశారు. దీనిపై సుగాలీలు కోర్టుకు వెళ్ళి కేసు పెట్టారు. కేసు కొనసాగుతూ ఉంది.

కోర్టు నిర్ణయం వెలువడకముందే సుగాలీలను భూమినుండి బేదఖల్ చేయించాలని, వారి ఆస్తులను ధ్వంసం చేయాలని, దానికి అవకాశాలకు ఒడి గట్టారు.

గత 150 సంవత్సరాలుగా సుగాలీలు యీ శ్రోత్రియం భూములను సాగు చేసుకుంటూ, అనుభవిస్తూ శ్రోత్రియందారులకు నామమాత్రంగా శిస్తు చెల్లిస్తున్నారు.

కాంతి భద్రతల రక్షణ పేరుతో పోలీసులు భూస్వాముల పక్షం వహించి, సుగాలీలను బేదఖల్ చేసేందుకు భూస్వాములు తమ పేరున కొనుగోలు చేసివున్నారు. ఆ భూమి సాగుచేసుకుంటున్నారు. ఆ భూమిపై తమకు తప్ప ఇతర హక్కు లేదని సుగాలీలు ఎంత చెప్పినా, రికార్డులు చూపించినా పోలీసులు భూస్వాముల పక్షం వహించి, వారిని బేదఖల్ చేయించేందుకు భూస్వాములకు పూర్తిగా తోడ్పడుతున్నారు. సుగాలీలు భూమిని కాపాడుకోవడానికి పోలీసులు అదుపు చేసి ఉన్నారు. కాని యీ భూమి మీద గూండాలను నమ్మకరంగా పోలీసులు పూర్తి అండగా కలిగారు.

ఈ దాడి సుగాలీల భయాలు అని తెలిసి, భూస్వాముల గూండాలు సాగుచేస్తూ కబళించాలని తలపెడుతున్నారు. (వి.పి.)

దీనిని స్థానిక భూస్వాములు పోలీసులతో కుమ్మక్కై చేశారు.

రామచంద్రపురంలో దోపిడి

రామచంద్రపురం, జూలై 24

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురంలో ఈనెల 16వ తేదీ రాత్రి రత్నంపేటలో నున్న ఒక్కవరపు సుబ్బారావు (అడ్వొకేటు) యింటో దోపిడీ జరిగింది. బంగారం, వెండి వస్తువులు, 20 వేల రూపాయలు ఆస్తి దొంగలు ఎత్తుకుని పోయారు. ఇంటిలోని వారు మేడమీద పడుకున్నారు. వీధిలో 6 గురు కర్రలతోను కత్తులతోను కాపలా వుండి మిగతావారు లోపల ప్రవేశించి యీ దోపిడీ సాగించారు. వీధిలోని వారు చూసి దగ్గరకు వచ్చేటప్పుడు ప్రయత్నిస్తే తుపాకీతో కాల్చివేస్తామని బెదిరించిదొంగలు పారిపోయారు. సుమారు 10 నుండి 1½ గంటల వేళ యీ కార్యక్రమం అంతా సాగించారు. బైట కాపలాపెట్టి రాజాపోకగా దోపిడీ సాగించడంతో పట్టణంలో యీ సంఘటనపై తీవ్ర సంచలనం కలిగింది. అనుభవం కలిగిన దొంగల ముఠా యీ పని చేసివుండాలని భావింపబడుతోంది. కాకినాడ డి.యస్.పి. రామచంద్రపురం సబ్ యిన్‌స్పెక్టర్లు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. యింతవరకు ఏ ఆచూకీ దొరకలేదు. (వి.పి.)

రు. 10.43 లక్షల విద్యా గ్రాంటు

ఆర్థికంగా వెనకబడిన 12 మున్సిపాలిటీలకు

విజయవాడ, జూలై 24

రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన కారణంగా సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, అమలాపురం, తుని, నర్సాపురం, నగరాలు, కదిరి, హిందూపురం, రాయదుర్గం, ధర్మవరం, కావలి మొత్తం 12 మున్సిపాలిటీలు టీచర్లకు జీతాలు చెల్లించలేక యిబ్బంది పడుతున్నవి. పర్లాపురం మున్సిపాలిటీ టీచర్లకు 13 నెలలుగా జీతాలు లేవు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ చేసిన కృషి ఫలితంగా విద్యాశాఖ రు. 10.43 లక్షలు అడ్వాన్సు గ్రాంటు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఈ నెల 20వ తేదీ విడుదల చేసింది.

ఇందుకు నిర్విరామ కృషి చేసిన శాసన సభ్యులు శ్రీయుతులు సేమానపల్లి శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ, నరసాల శేషారత్నం లను ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ధన్యవాదాలర్పిస్తున్నది.

కొత్తపల్లి షేవర్సు సొసైటీ ఎన్నికలు

కాకినాడ, జూలై 17

తూర్పు గోదావరిజిల్లా, పిఠాపురం తాలూకా కొత్తపల్లి షేవర్సు సొసైటీ ఎన్నికలు జూన్ 30వ తేదీన జరిగాయి.

శ్రీ పుత్సల సత్యనారాయణ ప్రెసిడెంటుగా, వైస్‌ప్రెసిడెంటుగా శ్రీ పడాల వెంకటరావు, కమిటీ సభ్యులుగా శ్రీయుతులు రాజావంతుల నాగరాజు, పుష్పల వీరభద్రరావు, రాపర్తి సుబ్బారావు, అంగాయ బాలస్వామి, కాకి సూర్యనారాయణ, నాగాంవెట్టి బోడవరాజు, కోమ సోమశేఖరరావు ఎన్నికయ్యారు.

ఈ సొసైటీ రాష్ట్రంలో ముఖ్యమైన వాటిలో ఒకటి. దీనికి పేద కార్మిక నాయకులు శ్రీ పుత్సల సత్యనారాయణ నాయకత్వం వహిస్తున్నారు. వీరిని ఓడించడానికి గ్రామంలోని మాస్టర్ వీవరు, భూస్వాములు పలు రూపాయలు ఖర్చుపెట్టి విఫల యత్నం చేశారు. (వి.పి.)

కనిగిరి తాలూకా కమ్యూనిస్టు పార్టీ 10 వ మహాసభ

కనిగిరి, జూలై 16

కనిగిరి తాలూకా కమ్యూనిస్టుపార్టీ 10వ మహాసభ వేరేపల్లెలో జూన్ 30, జూలై 1 తేదీలలో జరిగింది. 24 శాఖలనుండి 130 మంది ప్రతినిధులు, 20 మంది పౌరులు ప్రతినిధులు హాజరయ్యారు. సభకు అధ్యక్షవర్గంగా శ్రీయుతులు పై. నాగయ్య, యస్. బావయ్య, పై. పున్నయ్య ఎన్నుకోబడినారు. స్టీరింగు కమిటీగా తాలూకా కమిటీ పనిచేసింది.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి ఎర్రజెండా ఎగురవేశారు.

30వ తేదీ సాయంత్రం 3 గంటలకు ప్రతినిధుల సమావేశం ప్రారంభమైనది. మొదటగా గత పార్టీ మహాసభనుండి యీ మహాసభ రోజు వరకు అసువులుబాసిన కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులకు ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు.

తర్వాత తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి ఎజెండా ప్రతిపాదించారు. తదనంతరం యల్లమందారెడ్డి రాజకీయ నివేదిక యిచ్చారు. రాజకీయ నివేదికపై జరిగిన చర్చలలో 7 గురు ప్రతినిధులు పాల్గొన్నారు.

జూలై 1వ తేదీన తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికపై జరిగిన చర్చలలో 9 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదవది శ్రీరాములు మహాసభలో సందేశమిచ్చారు.

తర్వాత నూతనంగా 41 మందితో తాలూకా కౌన్సిలును, 46 మందిని జిల్లా పార్టీ మహాసభకు ప్రతినిధులను ఎన్నుకోవటం జరిగింది.

క్రొత్తగా ఎన్నుకోబడిన తాలూకా కౌన్సిలు సమావేశమై శ్రీ వలియుద్ పాషాను కార్యదర్శిగా ఎన్నుకుంది. సాయంత్రం 500 మందితో ప్రదర్శన జరిగింది.

తరువాత శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి అధ్యక్షతన 5 వేల మందితో బహిరంగ సభ జరిగింది. సభలో శ్రీ పెదవది శ్రీరాములు దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఉపన్యసించారు.

తర్వాత శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి గత 25 సంవత్సరాలుగా తాలూకా లో కమ్యూనిస్టు పార్టీ సాధించిన విజయాలను గురించి, సాధించవలసిన సమస్యల గురించి వివరించారు. శ్రీ యల్లమందారెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపైన కాంగ్రెసు మోసాల కమ్యూనిస్టు పార్టీ ఐక్యత - పోరాటము ప్రాముఖ్యత మీద ఉపన్యసించారు.

తర్వాత శ్రీ యస్. హాషిమ్ మాట్లాడారు. తీర్మానాలు: కనిగిరి తాలూకా శాశ్వత కరువు నుండి బయటపడాలన్నచో నాగార్జున సాగర్ నీరు కనిగిరి తాలూకాకు వరకు అందించాయాలి.

కనిగిరి తాలూకాలో ఎక్కువగా గొర్రెల కాపరుల ప్రయోజనాలి.

కనిగిరినుంచి రహదారిని ఏర్పరుచు పెదవరా చేయాలి.

తర్వాత కడపజిల్లా రాజంపేట హాజీపేట వారు, శ్యామలాదేవిగార్ల దళముచే స్వతంత్ర ప్రదర్శనలు, కన్యకా కథ మొదలైన ప్రదర్శనలు యివ్వబడ్డాయి.

ఆగస్టు 7 నుంచి 21 వరకు

వేతన స్తంభన ఆర్డినెన్సు వ్యతిరేక ఆందోళన

ఎ.ఐ.టి.యు.సి. జనరల్ కౌన్సిల్ పిలుపు

న్యూఢిల్లీ, జూలై 24

వేతన స్తంభన ఆర్డినెన్సును (డిఏ) కొనసాగిస్తూ ఆగస్టు 7 వ తేదీ నుండి 21 వరకు రెండు వారాలపాటు ఆందోళన (నిరసన పక్షం) జరపవలసిందిగా ఎ.ఐ. టి.యు.సి. జనరల్ కౌన్సిల్ కార్మికులకు పిలుపిచ్చింది.

ఇక్కడ జూలై 22 నుండి మూడు రోజుల పాటు జరిగిన ఎ. ఐ. టి. యు. సి. జనరల్ కౌన్సిల్ సమావేశం నేడు ముగిసింది.

ప్రస్తుత పెట్టుబడిదారీ విధాన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు 9 అంశాల కార్యక్రమాన్ని కౌన్సిల్ రూపొందించింది.

వేతన స్తంభన ఆర్డినెన్సును ఉపసంహరించాలని కోరుతూ తీర్మానించి, ఆ మేరకు ప్రభుత్వానికి టెలిగ్రాములు పంపాల్సిందిగా అన్ని శాఖలను కోరింది.

ఆర్డినెన్సు స్థానే ఎ. ఐ. టి. యు. సి. ప్రతిపాదించిన 9 అంశాల కార్యక్రమాన్ని అమలు జరపాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని కోరింది.

ఎ. ఐ. టి. యు. సి. కార్యక్రమాన్ని బలపరుస్తూను, ప్రజా వ్యతిరేక ఆర్డినెన్సును నిరసిస్తూ ఆగస్టు 21 న అన్ని రాష్ట్ర రాజధానులలోనూ, పెద్ద పట్టణాలలోనూ ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అడ్వర్టైజ్మెంట్ ... [illegible]

ప్రభుత్వం చేపట్టిన యీ ప్రతిఘాతుక చర్యను ట్రేడ్‌యూనియన్ ఉద్యమం ఐక్యమత్యంగా ప్రతిఘటిస్తుంది. ఈ ఆర్డినెన్సు ఉపసంహరణకు యింత ప్రజాతంత్ర శక్తుల సహాయంతో నిర్విరామ పోరాటం జరుపుతుంది.

గుత్త పెట్టుబడిదారులు, అక్రమ వ్యాపారుల చర్యల మూలంగానే ధరలు యిలా విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ సామాజిక వైరుధ్యాలను ప్రభుత్వ విధానాలు ఇంకా పెంచుతున్నాయి.

వేతనాలకు, ధరల పెరుగుదలకు ఎలాంటి సంబంధం లేదు. గుత్త పెట్టుబడిదారుల అక్రమ చర్యల మూలంగానే ధరలు మండిపోతున్నాయి. అసలు వాస్తవం ఏమిటంటే మొత్తం ఉత్పత్తి, సరఫరాలోని తమ ఆధిపత్యంతో పెట్టుబడిదారీ వ్యాపారులే అధిక ధరలకు బాధ్యులు.

9 అంశాల కార్యక్రమం

పెట్టుబడిదారీ విధాన సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి ఎ. ఐ. టి. యు. సి. జనరల్ కౌన్సిల్ యీ క్రింది 9 అంశాల కార్యక్రమాన్ని సూచించింది.

[illegible]

అత్యవసర వస్తువుల పంపిణీ బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలి.

రైతాంగానికి గిట్టుబాటు ధర నిర్ణయించాలి.

బ్యాంకుల ద్వారా ఉత్పత్తి ... [illegible] సమకూర్చాలి.

అభివృద్ధికర కార్యక్రమాలకు గాను రాష్ట్రాలకు అందజేస్తున్న అప్పులను పెంచవలె ఆపాలి. చెల్లింపుల బాకీలను వెంటనే వసూలు చేయాలి.

విదేశీ గుత్త సంస్థలను జాతీయం చేయాలి.

రాష్ట్రాలలోని ప్రభుత్వ సంస్థల చెల్లింపు బాకీలను కూడా వసూలు చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టులను ఇవ్వాలి.

రైల్వే మంత్రి బెదిరింపు

న్యూఢిల్లీ, జూలై 24

రైల్వే కార్మికులు మరో సారి సమ్మె ప్రారంభిస్తే ప్రభుత్వం సహించదని సమ్మె ప్రారంభించవచ్చని నాయకులు తీవ్ర చర్యలు తీసుకుంటామని రైల్వే మంత్రి శ్రీ మిశ్రా నేడు లోక్‌సభలో బెదిరించారు.

అఖిల్ భారత సమ్మెపై జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ ఆయన ఇలా చెప్పారు.

గత మే నెలలో రాజకీయ దురుద్దేశంతో జరిగిన రైల్వే కార్మిక సమ్మె వల్ల దేశానికి రు. 100 కోట్ల నష్టం జరిగిందన్నారు.

రైల్వే మంత్రి శ్రీ మిశ్రా ఈ ప్రకటన చేస్తూ రైల్వే కార్మికుల ... ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తెలిపారు.

కొలంబియాలో విమానం దారి మళ్ళింపు

బొగోటా, జూలై 24

100 మంది ప్రయాణీకులున్న కొలంబియా విమానాన్ని నేడు బొగోటా వద్ద దారి మళ్ళించారని ... [illegible]

లోక్‌సభ ప్రశ్నోత్తరాలు

మేధావుల వలస

న్యూఢిల్లీ, జూలై 24

1974 జనవరి 1 నాటికి భారత దేశానికి చెందిన 7889 మంది మేధావులు విదేశాల్లో వున్నారని వాణిజ్య ... మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

అందులో 3324 మంది అమెరికాలోనూ, 1957 మంది ఇంగ్లాండులోనూ, 784 మంది ... లోనూ, 572 మంది కెనడాలోనూ వున్నారని వివరించారు.

న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలు

ఏటా లక్ష 64 వేల టన్నులు ఉత్పత్తి చేసే మూడు న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు కేంద్రం అనుమతించిందని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మూడు ఫ్యాక్టరీలు కూడా ప్రైవేటు రంగంలో ఏర్పాటు చేయబడతాయన్నారు.

ప్రస్తుతం నేపానగర్ వద్ద సరఫరా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయన్నారు.

గిరిజనులకు పరపతి సౌకర్యాలు

గిరిజనులకు పరపతి సౌకర్యాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచన అందచేశామని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ మీర్జా నేడు తెలిపారు.

ఆదివాసులకు చెందిన భూములు వడ్డీ వ్యాపారులు కాజేయకుండా అవసరమైన రక్షణ కల్పించేందుకు కేంద్రం నిర్ణయించిందని తెలిపారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివాసులు వ్యాపారుల బారిన ... పడుతున్నారన్నారు.

ఏ హార్ట్‌లో సి. ఐ. ఎ. హస్తం?

సికారో కానన ... ఆందోళనలో సి. ఐ. ఎ. హస్తం వున్నట్టు ప్రభుత్వం వద్ద సమాచారం లేదని హోం మంత్రి శ్రీ దీక్షిత్ చెప్పినారు.

శ్రీ ఎం. ఎస్. మూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయం చెప్పారు.

విదేశీ మందుల తయారీ

విదేశీ మందుల తయారీ సంస్థలను స్వాధీనం చేసుకునే యోచన ప్రస్తుతం ప్రభుత్వానికి లేదని పెట్రోలియం, కెమికల్సు స్టేట్ మంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ చెప్పారు.

మందుల కంపెనీలో విదేశీ పెట్టుబడి వాటాల స్థాయిని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు.

రాజ్యసభ ప్రశ్నోత్తరాలు

1.7 మిలియన్ టన్నుల గోధుమ సేకరణ

న్యూఢిల్లీ, జూలై 24

ఈ గోధుమ పంటనుండి ఇప్పటికి 17 లక్షల టన్నుల గోధుమలు ప్రభుత్వం సేకరించినట్లు రాజ్యసభలో నేడు తెలియజేశారు.

కొత్త గోధుమ విధానం క్రింద ఎంపిక రాష్ట్రాలలో ప్రస్తుత మార్కెట్ సీజన్‌లో గోధుమ సేకరణకు నిర్దిష్ట లక్ష్యాలేమీ లేవని శ్రీ ఎ. జి. కులకర్ణి అడిగిన ప్రశ్నకు వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే వ్రాతపూర్వక సమాధానంలో తెలిపారు.

పంజాబ్ 8.80 లక్షల టన్నులు, మధ్యప్రదేశ్ 2.22 లక్షల టన్నులు, హర్యానా 3.37 లక్షల టన్నులు, రాజస్థాన్ 1.31 లక్షల టన్నులు, ఉత్తరప్రదేశ్ ... టన్నులు, గుజరాత్ ... టన్నులు, మహారాష్ట్ర 18,200 టన్నులు, ఇతర రాష్ట్రాల 1,000 టన్నుల సేకరణ జరిగిందన్నారు.

ఆయా రాష్ట్రాలలో గోధుమ ధరల తగ్గింపు ... [illegible] శ్రీ షిండే ... చెప్పారు.

ప్రభుత్వ మేరకే మిల్లుల బియ్యం పరిమితిపై

ఏ ... ప్రభుత్వ ... [illegible] శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం ఒక లిఖిత ప్రశ్నకు ... [illegible]

1974 ... స్టాకు ... వుంటుంది.

కేరళకు బియ్యం, గోధుమలు

కేరళ రాష్ట్రానికి జనవరి నుండి జూలై వరకు ... 72 వేల టన్నుల బియ్యం, ... వేల టన్నుల గోధుమలు ... రాజ్యసభలో శ్రీ షిండే తెలిపారు.

నూతన గోధుమ విధానం ... [illegible]

"బ్లాక్ మార్కెట్, దొంగ నిల్వల వ్యతిరేక కమిటీ" ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 24

రాజధానిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల కూడిన "బ్లాక్ మార్కెట్, దొంగ నిల్వల వ్యతిరేక కమిటీ" ఒకటి ఏర్పాటైంది.

చోటా వ్యాపారులు దాచిన అత్యవసర నిత్యావసర వస్తువుల నిల్వలను బైటకులాగి, ప్రభుత్వ పంపిణీ విభాగాల ద్వారా వాటిని ఎని ముందుకు తెచ్చేందుకు ఈ కమిటీ ఏర్పాటైంది.

బ్లాక్ మార్కెట్, అధిక లాభార్జన పై నిఘా వేసేందుకు, గోదాముల పై దాడి చేయడం వంటి ప్రాంతాలలో ప్రజా కమిటీలను ఏర్పాటు చేసే అధికారం కమిటీ కల్పిస్తున్నట్లు కమ్యూనిస్టు పార్టీ ఢిల్లీ శాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ సాగర్ గుప్తా స్థానిక కాంగ్రెస్ నాయకుడు శ్రీ శివచరణ్ గుప్తా నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

కమిటీ సభ్యులు పోలీసు వ్యాపారుల గోదాముల పై దాడి చేస్తారు. దొంగ నిల్వలను బయటకు తీస్తారు. అక్కడికక్కడే వాటిని ప్రజలకు పంపిణీ చేస్తారు అని వారు చెప్పారు.

డాలా స్వాధీనం

విజయవాడ, జూలై 24

విభూతి శాఖ అధికారులు యూనిట్ 24 న స్థానిక ఉల్లి అంజనేయులు అండ్ కో మిల్లు ... పై దాడి చేసి రు. 45 వేల విలువైన డాలా, నూనెలు స్వాధీనం చేసుకున్నారు.

81 టన్నుల డాలా, 36 టన్నుల డబుల్ రిఫైన్డ్ ఆయిల్, 171 కొబ్బరి నూనె టన్నులు స్వాధీనం చేసుకున్నారు.

పుస్తకాలలో లెక్కకు మించిన స్టాకు వుందనీ, అధిక ధరలకు అమ్ముతున్నారనీ అధికారులు తెలిపారు. శ్రీ ఉల్లి రాధాకృష్ణ మూర్తిని అరెస్టు చేశారు. వి హూ కా ... డి. యస్. పి. శ్రీ నారాయణప్ప యీ దాడి నిర్వహించారు. (డి. వి.)

పాలనా యంత్రాంగం పునర్వ్యవస్థీకరణ

శాసనసభలో పలువురు సభ్యుల డిమాండ్

హైదరాబాద్, జూలై 25

అభివృద్ధి నిరోధక, కాలంచెల్లిన ఆర్థిక ఆలోచనలతో పాలన యంత్రాంగాన్ని సమూలంగా మార్చివేయాలని వెంటనే చర్యలు చేపట్టాలని సోషలిస్టు డెమోక్రాటిక్ సభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు నేడు శాసనసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్ష, సర్వీసుల మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ, విద్యుత్, పాత కాలంలోనే 15 శాఖల సంబంధించి రు, 50 కోట్లకు పైగా పద్దు ఆమోదానికి ప్రవేశపెట్టిన పద్దుల పై శ్రీరాములు చర్చను ప్రారంభించారు.

అసెంబ్లీలను రద్దు చేయాలని అభివృద్ధి నిరోధకులు ప్రజల అసంతృప్తిని అనుకూలంగా తీసుకుని ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లచేస్తున్నారు. ఈ సమయంలో శాసనసభలు దాని విలువను చాటుకునేందుకు పని చేయాలి. ప్రజా సమస్యలను అర్థం చేసుకుని అధిక ధరలు, నిరుద్యోగం లాంటి సమస్యలను పరిష్కరించాలని శ్రీరాములు కోరారు.

రాష్ట్ర సచివాలయంలో నిర్ణయాధికారులు కొన్ని సమయాల్లో మంత్రులను కూడా లెక్కచేయని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందువల్ల ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మంత్రులు బాధ్యతలను వదిలి పరిపాలనా యంత్రాంగాన్ని సవరించడానికి కృషి చేయాలన్నారు.

పరిపాలనా యంత్రాంగం మూడువంతుల్లో రెండు వంతుల అసమర్థత, ఉదాసీనత పెత్తందారీతనం కలిసి సచివాలయంలో ఏదైనా ఫైలు కదలనీయకుండా చేస్తున్నారని, ఆ కాలంలో ఏమి జరుగుతుందో సెక్రటరీకి ... శ్రీరాములు విమర్శించారు.

రెవెన్యూబోర్డు ఎలాంటి ప్రభుత్వ ఆదాయ వనరులను రికవరీ చేయలేకపోయింది, యీ సమస్యను పరిష్కరించడానికి చర్చలు జరిపి వాటిని ... అని శ్రీరాములు ... ఆ ఏఐ ... అధికారులు వారి స్థానంలో పనిచేసినా తెలిపారు. ... రాష్ట్ర ప్రభుత్వానికి ... వచ్చినా ... పురోగమించి అని తెలిపారు.

శాసనసభ్యులకు కూడా ... శంకర్రావు అన్నారు. గ్రామాధికార్ల ను తొలగించి ప్రభుత్వ ఉద్యోగులను వారి స్థానంలో నియమించాలని కోరారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి. నర్సింహారావు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యతను ... ఏర్పాటు చేయాలి. ఏ సభ్యులు ... ఏదైనా లేదని విమర్శించారు.

విద్య, ఆరోగ్య, పరిశ్రమ శాఖలు సమగ్ర కమిటీలైనా ప్రత్యేక పద్ధతులను కల్పించాలని కోరారు.

బీసీల, హరిజనుల, మహిళల మాదిరిగా ఉద్యోగాలు అధికంగా పనిచేస్తే అలవెన్సు యివ్వాలని, అదనపు ప్రయోజనాలు కూడా ఇవ్వాలని తెలిపారు.

అన్యాయం పద్ధతి పై ప్రసంగిస్తూ ఇందులో పనిచేసే ఎ. ఐ. యు. కానిస్టేబుల్ వరకు రూ పాయిల అర్ధవాటా ... ప్రాంతి దుకాణంలో ... చేస్తున్నారన్నారు.

విశాఖపట్నంలో కె. వెంకటేశ్వర్లు అనే ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరు గత కొన్ని సంవత్సరాలుగా ... ప్రతి నెలా కోట్ల నుండి ... ఫిర్యాదు చేసినా చర్యలు ... అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు.

వీరి లాగా ఇలాగే ... కొంతకాలం తరువాత సారావ్యాపారులతో రాజకీయనాయకుల ... దారితీసింది.

కె. నారాయణ (కాం): అన్నారంగా ... అప్రతిష్ఠపాలైన ... కాంగ్రెస్ పేరు పాడైందని ... తొలగించి ... శాసనకార్యక్రమాలకు ... కార్మికులున్నారు. ... పోలీసు ... ఏడు చెప్పారు.

గుండా సత్యప్ప (కాం): కొన్ని రాష్ట్రాల్లో ... మంత్రి ... కలిగి వున్నారు. ... విషయాన్ని ఆలోచించాలి.

శ్రీమతి ఈశ్వరీబాయి (ఆర్.పి.ఐ.): గవర్నమెంట్ ... ప్రభుత్వం ... పెట్టడం మంచిదికాదు. ముఖ్యమంత్రి ... కాలాన్ని పూర్తి చేసుకోవాలన్నారు.

సి. వి. కె. రావు (ఇం): వి హో ది, గుజరాత్‌లలో ప్రజల ఆందోళన పై ఎన్నికైన ప్రజా ప్రతినిధులు బాధ్యులు కావాలని శాసనసభలో మంత్రులు బాధ్యతారహితంగా ... ప్రజల ఆగ్రహానికి గురౌతున్నారు. మంత్రి వర్గంలో 18 మంది సభ్యులు వుండగా ముగ్గురు మాత్రమే అవకాశాలు తీస్తున్నారు.

పాలకవర్గం శాసనమండలిని అలంకారంగా నియమించి చర్చించిన విషయాలనే ఉత్తరిస్తున్నారు. ఎందువల్ల గవర్నరు పదవి నిరుపయోగమైంది.

పై. సూర్యనారాయణమూర్తి (కాం): ప్రైవేటు పెన్షనర్లకు అర్హులైన అందరికీ యివ్వాలి.

శ్రీ దేవ్ (కాం): విశాఖ రేవుపట్టణ ... యాత్రిక సమాచారశాఖ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. విశాఖలో ... పారిశ్రామిక కేంద్రాన్ని ... కోరారు.

ఒంకార్ (మార్క్సిస్టు): గవర్నమెంట్ అవినీతి చర్యలను అరికట్టడానికి ఒక నిరోధక శాఖ ప్రభుత్వ అనుమతిని తీసుకోవాలని ... జారీ చేయడం అవినీతి అధికారులకు ... రక్షణగా ఉన్నది.

బోధనాశాఖలో అవినీతి నిరోధకశాఖను ఏర్పాటు చేయాలి.

పౌరసరఫరాల ... [illegible]

సభ్యులు ... [illegible]

భారత రాజకీయ సంస్థలలో సిక్కింకు ప్రజలకు భాగస్వామ్యం

స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, జూలై 25

భారతదేశ రాజకీయ సంస్థలలో సిక్కిం ప్రజలకు భాగస్వామ్యం ప్రాతినిధ్యం యివ్వవలసిందిగా కోరుతూ యింతవరకు సిక్కిం ప్రభుత్వం నుండి ఎట్టి ప్రతిపాదన అందలేదని నేడు లోక్‌సభలో విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

ఒకవేళ సిక్కిం ప్రభుత్వం ఆ విధంగా కోరితే, ఆ విషయాన్ని పార్లమెంటు నిర్ణయించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

శ్రీయుతులు ఎస్. ఎ. సామంత్, కె. పి. హాల్దర్ అడిగిన భారత దేశంలో కలిసి పుండడానికి సిక్కిం ప్రజలు ... కోర్కెపై వేసిన అనుబంధ ప్రశ్నలకు స్వరణ్ సింగ్ పై సమాధానమిచ్చారు.

జూలై 4వ తేదీన ప్రకటించబడిన సిక్కిం ప్రభుత్వ చట్టం అదన విభాగంలో రాజకీయ, ఆర్థిక సామాజిక రంగాల్లో భారతదేశంతో సన్నిహిత సంబంధాల నెలకొల్పుకోడానికి అనుగుణంగా ఒక విధానం కలదని స్వరణ్ సింగ్ చెప్పారు. అందుకొరకు సిక్కిం ప్రజలు భారతదేశంలోని రాజకీయ సంస్థల్లో భాగస్వామ్యం, ప్రాతినిధ్యం ఇవ్వవలసిందిగా కోరేందుకు సిక్కిం ప్రభుత్వానికి ఆ చట్టంలో అధికారం యివ్వబడింది. ఇటీవలె ఢిల్లీ వచ్చిన సిక్కిం శాసనసభ్యులు ఆ అంశాన్ని గురించి తెలియజేయడం జరిగిందని చెప్పినట్టు స్వరణ్ సింగ్ తెలిపారు.

సిక్కిం ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు, భారత ప్రభుత్వ ఉద్యోగాలలో భారతీయులతో సమానంగా ఉద్యోగాలు యివ్వడానికి అవకాశం యిచ్చేందుకు భారతదేశం సిద్ధంగా వుందని చెప్పారు.

లైసెన్సింగ్ దరఖాస్తుల పరిశీలనలో జాప్యం జరగలేదని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 24

పారిశ్రామిక లైసెన్సుల ధృవీకరణకు కొత్త సెక్రటేరియట్ ఏర్పడిన తర్వాత, లైసెన్సింగ్ దరఖాస్తుల పరిశీలనలో మందకొడితనం ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించగా, పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ఇలా జరగలేదని అన్నారు.

120 రోజులలో 93 శాతం దరఖాస్తులను అంటే 1161 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, కేవలం 7 శాతం అంటే 86 దరఖాస్తుల పరిష్కారానికి ఎక్కువ సమయం పట్టిందని చెప్పారు.

కొత్త సెక్రటేరియట్ ఏర్పాటుకు పూర్వం, 3848 దరఖాస్తులు పెండింగులో వుండేవో, తర్వాత 6 మాసాల కాలంలో ... 2831 కి తగ్గించబడిన ... అన్నారు.

సెక్రటేరియట్ ఏర్పడిన తర్వాత, పరిశీలించబడిన దరఖాస్తుల సంఖ్య పెరిగిందని, అనుమతి ఇవ్వడానికి జారీ చేయ్యడంలో ఎక్కువ ఉపయోగిస్తున్నామని ఆయన తెలిపారు.

లేబర్ కోర్టుల ఏర్పాటు ప్రతిపాదన

శాసనసభలో కార్మికమంత్రి సమాధానం

హైదరాబాద్, జూలై 25

విశాఖపట్నంలోనూ, రాయలసీమ ప్రాంతానికి లేబర్‌కోర్టుల ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని రాష్ట్ర శాసనసభలో నేడు కార్మిక మంత్రి అక్బర్ ఖాన్ చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ నాగిరెడ్డి ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ గుంటూరుకు వెళ్ళి అక్కడి లేబర్ కోర్టుకు తమ కేసులు నివేదించుకోవడం చాలా కష్టంగా వుందని అనేకమంది కార్మికులు రాయబారాలు వచ్చాయని మంత్రి అన్నారు.

ఈ ప్రతిపాదనకు సంబంధించి త్వరలో నిర్ణయం చేస్తామని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా అన్నారు.

గ్రామ పరిపాలనలో క్రమబద్ధ పద్ధతి

ప్రభుత్వ యోచన

హైదరాబాద్, జూలై 25

ప్రస్తుత గ్రామపరిపాలన వ్యవస్థను తొలగించి క్రమబద్ధమైన పద్ధతి ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ప్రస్తుత గ్రామాధికార్ల పద్ధతికి కాలం చెల్లిందని ఆయన ఒప్పుకున్నారు. దీని విస్తృత స్వరూపంలో మార్పు అవసరమన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో గ్రామ పరిపాలన వ్యవస్థ వేర్వేరుగా ఉన్నాయని శ్రీ డి. వెంకటేశం ఏ ద్యాసం త్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చెప్పారు:

ఆంధ్ర ప్రాంతంలో గ్రామ మునసబులు, కరణాలకు వంశపారంపర్య హక్కులేదు. వారిది పార్ట్ టైమ్ ఉద్యోగం. తెలంగాణా ప్రాంతంలో పతందారీ పద్ధతి ఉంది. వీరికి వంశపారంపర్య హక్కుంది. పూర్తికాలం ఉద్యోగస్తులు. వారి వంశపారంపర్య హక్కును హైకోర్టు ధృవీకరించింది. అందుచేత వారి వేతన స్కేళ్ళు కూడా వేరుగా ఉంటాయి అన్నారు.

ప్రస్తుత గ్రామపాలన పద్ధతి రద్దు చేసి రెండు వేర్వేరు వ్యవస్థలు కాకుండా ఒకే స్వరూపంగల పాలన పెట్టాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. వారి సూచనను ముఖ్యమంత్రి అంగీకరించారు.

ద్రవ్య సరఫరా తగ్గింపుకు చవాన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, జూలై 24

ద్రవ్య సరఫరాను 25 శాతం తగ్గించాలన్న సూచనను ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు లోక్‌సభలో తిరస్కరించారు.

అధిక్యాన తీర్మానంపై జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ ఆయన పై సూచనను నిరాకరించారు.

నోట్ల ముద్రణాన్ని నిరోధించటానికి ద్రవ్య సరఫరాను 25 శాతం తగ్గించాలని బొంబాయికి చెందిన 300 మంది ఆర్థిక శాస్త్రవేత్తలు సూచించారు.

ఈ యోచనను అమలు పరిస్తే బ్యాంకింగ్ విధానంపై ప్రజలకున్న విశ్వాసం సన్నగిల్లుతుందని శ్రీ చవాన్ చెప్పుకున్నారు.

సభలు - సమావేశాలు

కృష్ణాజిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల, కార్యకర్తల సమావేశం యూనెల 28 వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు విజయవాడ లెనిన్ భవనంలో జరుగుతుంది. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తారు.

అనంతరం జరిగే యువసమాఖ్య సమావేశంలో ఆగస్టు 18 న జరగనున్న రాష్ట్ర యువసమాఖ్య విభాగం మహాసభకు ఆహ్వాన సంఘం ఏర్పాటుచేయబడుతుంది.

శ్రీకాకుళంజిల్లా ఏ ఐ ఎస్ ఎఫ్ కార్యకర్తల సమావేశము యూనెల 28వ తేదీ ఆదివారము పార్వతీపురం తాలూకా గిరిజన ప్రాంతము పర్లాకిమిడి కొండయగూడ ... జిల్లాపార్టీ నాయకులు శ్రీ దారపు గోవిందరావు, శ్రీ టి. యస్. ప్రకాష్ హాజరౌతారు.

పార్లమెంట్ ప్రశ్నోత్తరాలు

జాతీయ కనీస వేతన ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 25

దేశంలోని మొత్తం కార్మిక వర్గానికి జాతీయ కనీస వేతనాన్ని నిర్ణయించే ప్రతిపాదన యింతవరకు లేదని కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డి నేడు లోక్‌సభలో చెప్పారు.

వసమాలికాలు ... ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన పై విషయం చెప్పారు.

వాచీల బ్లాక్ మార్కెట్టు

హెచ్. యం. టి. తయారుచేసే వాచీల కొరత వున్నదని, బ్లాక్ మార్కెట్ కూడా జరుగుతున్నదని లోక్‌సభలో పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు.

కొరతమాట నిజమేనని భారీ పరిశ్రమల మంత్రి పాయ్ అంగీకరించారు. ఆయన నేడు కొండరు క్యూలో నిలబడి కొనుగోలుచేసి, లాభానికి అమ్ముకుంటున్నారని అన్నారు.

పోర్చుగల్‌తో సంబంధాలు

పోర్చుగల్‌తో భారతదేశం సాధారణ సంబంధాలు పునరుద్ధరించుకుంటున్నా, ఆఫ్రికాలో పోర్చుగీసు వలసల భవిష్యత్ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.

విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ లోక్‌సభలో ఈ విషయం చెప్పారు.

రే చర్యకు మీర్ధా సమర్థన

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ రే వాంఛూ కమిషన్‌ను నియమించి, విచారణ కమిషన్ పట్టాన్ని సవరించడాన్ని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. ఎన్. మీర్ధా రాజ్యసభలో సమర్థించారు.

కొన్ని నేరాలను పూర్తిగా విచారించే అధికారాన్ని కమిషన్ కివ్వ సవరణ చేయడంలో తమకేమీ తప్పు కనిపించలేదని శ్రీ సనత్‌కుమార్ రహాకు ఆయన సమాధానమిచ్చారు.

రాజ్యసభనుంచి రాజ్‌నారాయణ్ గెంటివేత

న్యూఢిల్లీ, జూలై 24

ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రాజ్ నారాయణ్‌ను నేడు రాజ్యసభనుంచి గెంటివేశారు.

సభా కార్యక్రమాలకు ఆయన అడ్డు తగులుతున్నారన్న ఆరోపణపై ఆయనను సభాధ్యక్షుని ఆదేశం మేరకు సభా రక్షక బృందం ఆయనను బలవంతంగా తీసుకెళ్ళి వేశారు.

జాతీయకార్యవర్గమే లేదని చరణ్‌సింగ్

ఆగ్రా, జూలై 24

"నిన్న తనను పార్టీ అధ్యక్ష స్థానం నుంచి బహిష్కరించిన బి. కె. డి. జాతీయ కార్యవర్గం అసలు లేనేలేదని, తమ పార్టీకి ఉత్తరప్రదేశ్ లోతప్పవిక్కడా శాఖలు లేకపోతే "జాతీయ" కార్యవర్గం ఎలా వుంటుందని శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

కార్యవర్గం మూడేళ్ళనుంచి సమావేశమే కావడంలేదని ఆయన అన్నారు.

పార్టీలోని "కొంతమంది అసంతృప్తి జీవులు" తనపై ఈ తిరుగుబాటని ఆయన చెప్పారు.

సవరణ

25-7-74 విశాలాంధ్ర దినపత్రికలో హరిజనులపై అత్యాచారాలు అన్నశీర్షిక క్రిందనుండి మూడవ పేరా యీ క్రింద విధంగా వుండాలి.

"విశ్వైత ఆంధ్రం ... బలపరచిన ... పేదలు సమావేశంలో ... ప్రభుత్వం ... జి. ఓ. ... శ్రీ రామారావు ... అన్నారు."

రాష్ట్రవ్యాపితంగా వైద్య ఉద్యోగుల ప్రదర్శనలు

హైదరాబాద్, జూలై 24

హైదరాబాద్‌లో 11 రోజులుగా సెక్రటేరియట్ ముందు జరుగుతున్న నిరాహార దీక్షకు సంఘీభావంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆస్పత్రులముందు వైద్య ఉద్యోగుల ప్రదర్శనలు జరిగాయి.

ప్రభుత్వ ... హామీ యిచ్చి ఏడు ... సెక్రటేరియట్ అధికారులు ... ఉద్యోగుల నిరాహారదీక్ష ప్రారంభమైంది.

వెంటనే తమ సమస్యలను పరిష్కరించి, ... ఆందోళనకు తక్షణం ... రాష్ట్ర వ్యాపితంగా వైద్యోద్యోగులు ... సిద్ధమైనట్లు ...

దేశవ్యాపితంగా త్వరలో ఉద్యమం

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన

క్విలన్, జూలై 24

అప్రజాస్వామికంగా వున్న ప్రస్తుత విద్యావ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ త్వరలో దేశవ్యాపిత ఉద్యమాన్ని చేపట్టనుంది.

ప్రధాన కార్యదర్శి శ్రీ అతీక్ పాషా యీ విషయం నిన్న యిక్కడ వెల్లడించారు.

స్థానిక విద్యార్థి ఫెడరేషన్ శాఖ ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒక సభలో మాట్లాడుతూ ఆ ఉద్యమ కార్యక్రమాన్ని వచ్చే నెలలో సమావేశం జరగనున్న అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ జాతీయ సమితి రూపొందిస్తుందన్నారు.

అధిక ధరల వ్యతిరేక ప్రదర్శన నందిగామలో

నందిగామ, జూలై 24

కృష్ణాజిల్లా నందిగామలో నేటి సాయంత్రం 300 మందితో అధిక ధరల వ్యతిరేక ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలో 300 మంది మహిళలు పాల్గొన్నారు. ప్రదర్శనానంతరం తహసీల్దారుకు మెమోరాండం యిచ్చారు.

... [illegible] ... 17 కిలోల బియ్యం ... మెమొరాండంలో కోరారు.

ప్రదర్శనకు ... నాయకత్వం వహించారు. ... కార్యదర్శి శ్రీ ... పార్టీ ... శ్రీ ... [illegible]

ఫక్రుద్దీన్ బెంగుళూరు రాక

బెంగుళూరు, జూలై 25

రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడికి వచ్చారు.

... రాష్ట్రానికి ... అవకాశాలు ... ఆయన అన్నారు.

గృహనిర్మాణ పథకాలపై ఉన్నత స్థాయి కమిటీ

ప్రస్తుతం ... [illegible] ... కమిటీని నియమించినట్లు ... శ్రీ ... రాజ్యసభలో తెలియజేశారు.

హౌసింగ్, ... పట్టణాభివృద్ధి ... యీ కమిటీ నియమించబడిందని ... చెప్పారు. ... [illegible]

పసుపుతో ఉత్పత్తి తగ్గుదల

జూన్ 10 నాటికి ప్రకటించబడిన ... 1974 ... పసుపు ఉత్పత్తి ... 10,000 ... 4044 ... శ్రీ ... [illegible]

... 12,000 ... [illegible]

రాజకీయ నాయకుల గ్రీస్ ప్రధాని పిలుపు

ఏథెన్స్, జూలై 24

గ్రీస్ కొత్త ప్రధాని కారమన్లిస్ "జాతీయ ప్రభుత్వం" ఏర్పాటు చేసే ఉద్దేశంతో యిక్కడ వివిధ రాజకీయ నాయకులతో చర్చలు ప్రారంభించారు.

... [illegible]

టర్కీ ప్రధాని ప్రకటన

అంకారా, జూలై 24

... [illegible] ... గ్రీస్ కొత్త ప్రధాని ... [illegible]

... [illegible]

సైప్రస్ ... [illegible]

... [illegible]

పవరిగా ఫలితాలు విజయం

మాల్యాపురం, జూలై 24

మాల్యాపురం పరిశ్రమ ప్యాక్టరీలో పనిచేసే కటింగ్ మెస్త్రీలు నిన్నటి నుండి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మెస్త్రీలు జూలై 6 వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు.

కార్మికులందరి తరఫున వేతనాల పెంపుదలకు నోటీసులు పంపారు. చివరకు కార్మికుల డిమాండ్లపై యాజమాన్యంతో చర్చలు జరిగి యాజమాన్యం ... డిమాండ్లను అంగీకరించారు.

కటింగ్ మెస్త్రీలకు సంబంధించి ... వేతనాలు పెంచడానికి అంగీకరించారు. ఫ్యాక్టరీ ... అంగీకరించారు.

నిక్సన్ అన్ని టేపులు అప్పగించాలి

వాటర్‌గేట్ సమస్యపై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు

వాషింగ్టన్, జూలై 24

అధ్యక్షుడు నిక్సన్ వాటర్‌గేట్ కుంభకోణం విషయంలో అన్ని టేపులను, పత్రాలను ప్రత్యేక అభియోగాధికారికి అప్పగించాలని నేడు అమెరికా సుప్రీంకోర్టు ఏకగ్రీవంగా తీర్పు చెప్పింది.

సుప్రీంకోర్టు తీర్పువల్ల తనపై అభిశంసనను విచారించడానికి నిక్సన్ చేస్తున్న ప్రయత్నాలు విఫలమై పోవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నిక్సన్ ఇంతకుముందు టేపులను, పత్రాలను అప్పగించడానికి నిరాకరించిన విషయం పాఠకులకు తెలిసిందే.

నేటి తీర్పుతో నిక్సన్ వాదన రాజ్యాంగ వ్యతిరేకమైనదని తేలిపోయింది.

నిక్సన్ అనుకూలుడని చెప్పబడుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వారెన్ బర్గర్ తీర్పు వ్రాశారు.

వాటర్‌గేటు కుంభకోణానికి సంబంధించిన మొత్తం 64 టేపులను, పత్రాలను తమకు అప్పగించవలసిందిగా జిల్లా జడ్జి జాన్ సిరికా జారీచేసిన ఉత్తర్వును సుప్రీంకోర్టు ధృవీకరించింది.

వైట్‌హౌస్‌కు సంబంధించిన విషయాలను సాక్ష్యాధారాలుగా వినియోగించడం మంచిది కాదా అన్న విషయాన్ని అమెరికా అధ్యక్షుడు మాత్రమే నిర్ణయించగలడన్న నిక్సన్ వాదాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది.

తెలుగులో ప్రప్రథమ సాంఘిక రహస్య విజ్ఞాన చిత్రం!...

సంయుక్త

12 వ వారం

కోస్తా ఆంధ్రలో 8 కేంద్రాల్లోనే.. రూ 9,93,982 లు వసూలు చేసిన బాక్సాఫీస్ హిట్ చిత్రం!

గుప్తజ్ఞానం

(స్త్రీ-పురుష సెక్సు రహస్యాలు)

ఆరుద్ర. పూర్ణా పిక్చర్స్ ద్వారా

BOBBY

రేడియో

శనివారం జులై 27

శక 1896 శ్రావణ 5

విజయవాడ

357.1 మీ (840 కిలో సై.)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం శ్రీ వెంకటేశ్వర గద్యం, పురుష సూక్తం, గ్రామీణ: 7.15 సంగీత శిక్షణ (సీవి సుబ్బారావు: 7.45 రంగస్థలి: 11.45 చిత్ర తరంగిణి: ఉషా పరిణయం, మంచి మనసులు. పూజా ఫలం, అమరశిల్పి జక్కన్న: 1.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు (హైదరాబాద్ నుండి రిలే): 1.20 చిత్రతరంగిణి: అత్త ఒంటింపు. మురళీ కృష్ణ, వివాహ బంధం: 2.10 పాలగుమ్మి నాగమణి: వీణ: 5.30 లలిత సంగీతం: 6.20 లలిత సంగీతం: మీ వి. నరసరాజు; 8.00 యువవాణి, డా- చిత్రపాటి నాటిక, రచన: వి సూర్యనారాయణమూర్తి: 8.30 లలిత సంగీతం; 9.15 నాటిక: 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం, మైసూరు వి. దొరైస్వామి అయ్యంగార్: వీణ; 11.00 ప్రసార సమాప్తి

EARN & LEARN
Rs.1500/-Electronics
INTERNATIONAL KITS.
BUILD YOUR OWN AT HOME
TRANSISTOR RADIOS T.V. AND STEREO
Please send Rs. 5/- by M.O. for KITS & Course, write :
INTERNATIONAL SALES (R)
Post Box 2192, Prem Nagar Delhi-7

నేడే ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ: శ్రీకనకదుర్గా
గుంటూరు: నాజ్
భీమవరం: గోవర్ధన

తప్పక చూడండి 27-7-74 మ్యాటినీతో విడుదల

మానవుడు-దానవుడు

నిర్మాత: పి. చిన్నపరెడ్డి M.Sc.,
దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A.,
సంగీతం: అశ్వత్థామ
ఛాయ: సుఖదేవ్

ఎవరు మానవుడు?
ఎవరు దానవుడు?
పాపాలు చేసేవాడిని
చూస్తూ పూరుకొనేవాడు
మానవుడా?
పాపాలు చేసేవాడి
ప్రాణాలు తీసేవాడు
దానవుడా??

VEEKAY

అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్
నవయుగ

ఇది ఉషశ్రీ వారి చిత్రం!

అఖండ విజయం

అల్లు రామలింగయ్య
సమర్పించు
గీతా ఆర్ట్ ప్రొడక్షన్స్

బంట్రోతు భార్య

మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: దాసరి నారాయణరావు
నిర్మాతలు: దాసరి సత్యనారాయణమూర్తి, అల్లు అరవింద్ సంగీతం: రమేష్ నాయుడు
ఛాయ: కన్నప్ప * కూర్పు: బాబు * కళ: భాస్కరరాజు * స్టిల్స్: మోహన్‌జీ-జగన్‌జీ
నైజాం డిస్ట్రిబ్యూటర్స్: అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్ * నవయుగ

Veekay

కనీ విని ఎరుగని
ప్రేక్షకుల ప్రశంసలు
అందుకుంటున్న....
ఓ సీత కథ....
కె. విశ్వనాథ్....



2 వ వారం

సావరిన్ సినీ
ఎంటర్‌ప్రైజెస్
వారి చిత్రం
నిర్మాత
ఎ.ఆర్.ఎస్.శర్మ
శ్రీ ఫిలింస్

"అనగనగా ఒకతండ్రి"లో

శాంత ఆదర్శగృహిణి
కన్న కొడుకులే ఆమెకు
గర్భ శత్రువు లయ్యారు.
తల్లి దండ్రుల కష్టసుఖాల్లో
భాగం పంచుకోవలసిన పెద్ద కొడుకే
యింటిని ఒకహోటలుగా జమకట్టి మాట్లాడాడు.
తననునమ్మి తండ్రి యిచ్చిన డబ్బును కాజేసి ఆపెద్ద
కొడుకే చెల్లెలి పెళ్లిని చెడ గొట్టాడు, కంపెనీ డబ్బును
కాజేసి తండ్రిని జైలుపాలు చేశాడు రెండో కొడుకు.
ఇక ఆమె బ్రతకటం ఎందుకు? బ్రతకాలనే
కోరిక కూడా ఆమెలో నశించి పోయింది. ఆఖరు
సమయంలో కూడా ఆమెను వేధించినవి రెండే రెండు
విషయాలు. కూతురి భవిష్యత్తు; కడసారిగా భర్తను
చూడటం. వీటినిగురించే ఆలోచిస్తూ ఆమె మనస్సు
వేగిపోయింది. ఒక్కసారిగా ఆమెకు అమృత వర్షంలాంటి
మాటలు వినిపించాయి.
సామాన్య కుటుంబాల పరిస్థితికి ప్రతిరూపమే
"అనగనగా ఒకతండ్రి" చిత్రం. నేనుధరించిన పాత్ర 'శాంత'
మనమ్మాత్ములా వెలుగు యిల్లాలు. ఈ చిత్రాన్ని ఎంతగానో
ఆదరిస్తున్న ప్రేక్షక మహాశయులకు నా కృతజ్ఞతలు.

సావిత్రి గణేష్

5 వ, వారం

లావణ్య పిక్చర్స్



అనగనగా ఒకతండ్రి

దర్శకత్వం: సి.యస్.రావు. బి.ఏ.(ఆనర్స్). కథ, నిర్మాత: మహేష్
ఆంధ్ర: విజయా కంబైన్స్: సీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్: నైజాం: జనతా పిక్చర్స్: మైసూర్: సుధా చిత్ర

VIJAYA

మోడలింగ్ (ఫ్యాషన్ పెరేడ్) పోటీలు. (స్త్రీలకు మాత్రమే) జరుపబడును. ఫోటోలు పంపనక్కరలేదు. వివరాలకు: నటరాజ నృత్యనికేతన్, విజయవాడ-520010.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ సి. రాఘవాచారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004 న. No. 1138/57